

2వ పేజీలో...


## ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

ధాన్యం నిల్వచేసేందుకు అవసరమైన ఇంటర్మీడియట్ గోడౌన్‌లను గుర్తించాలి

రైస్ మిల్లుల వద్ద కోతలు విధించవద్దు

వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్షించిన మంత్రి ఉత్తమ్


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 03, నవంబర్ 2024 16 పేజీలు




## ఆగిన ఆసరా

అవ్వలకు తప్పని తిప్పలు

లబ్దిదారులకు తప్పని ఎదురుచూపులు

2లో..

భువనగిరి, ప్రభాతవార్త :

ఏడాది కాలంగా ఆసరా పెన్షన్‌ల మంజూరు అటకెక్కింది. విధి వక్రీకరించి చనిపోయిన కుటుంబ యజమానుల భార్యల దరికి చేరాల్సిన పెన్షన్‌లు చేరకుండా పోతుండడంతో జిల్లాలో అనేకమంది లబ్ధిదారులు నిత్యం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని 17 మండలాల పరిధిలో గల 421 గ్రామపంచాయతీల్లో గత 10 నెలలుగా ఆసరా పెన్షన్‌లకు అర్హులై ఉండి ధరఖాస్తులు చేసుకున్న కొత్త పెన్షన్‌ల మంజూరుకు గ్రీన్ సిగ్నల్ లేకపోవడంతో అనేకమంది లబ్ధిదారులు గ్రామాలకు వచ్చే అధికారులకెల్లా మొర పెట్టుకున్నా కనుకరించే నాధుడే కరువయ్యారంటూ పలువురు లబ్ధిదారులు వాపోతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కొత్త పెన్షన్‌లు మంజూరు అయ్యాయే తప్ప గత పది నెలలుగా పెన్షన్‌ల మంజూరుకి అధికార యంత్రాంగం ఫుల్‌స్టాప్ చెప్పింది. ఇదిలా ఉండగా ... వృద్ధ్యాపెన్షన్ పొందుతూ ఇంటి యజమాని చనిపోతే భార్యకు వితంతు పెన్షన్ మంజూరు అవుతుంటే గీత, చేనేత, ఎయిడ్స్, ఫైలేరియా పెన్షన్‌ల కింద పెన్షన్‌లు పొందుతూ ఇంటి యజమాని చనిపోతే మాత్రం భార్యలకు మాత్రం వితంతు పెన్షన్

## నేడు సూర్యాపేట జిల్లాలో ముగ్గురు మంత్రుల పర్యటన

హుజుర్‌నగర్(గరిడేపల్లి) నవంబర్ 2 ప్రభాతవార్త

సూర్యాపేట జిల్లాలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,రాష్ట్ర రోడ్డు రవణా శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి నల మాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదివారం పర్యటిం చను న్నారు. మంత్రులు హుజుర్‌నగర్ నియోజ కవర్గం లోని హుజుర్ నగర్ పట్టణ శివారులో రామ స్వామి గట్టు వద్ద నిర్మిం చిన ఇండ్లను పరిశీలి స్తారని, గరిడేపల్లి మండలంలోని గడ్డిపల్లిలో ఇంటి గ్రేటడ్ స్కూల్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారని అధికార వర్గాలు తెలిపాయి.

## బ్యాంకు గ్యారెంటీతో.. ధాన్యం కేటాయింపు







2లో..

ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

10 శాతం బ్యాంకు గ్యారంటీతో ప్రారంభం

గడువులోపు సీఎంఆర్ ఇస్తేనే పెంచిన చార్జీల వర్తింపు

సన్న రకం ధాన్యం గుర్తింపు బాధ్యత ఏఈఓలకు

డిఫాల్ట్ మిల్లులకు ధాన్యం కేటాయింపులు బంద్

కొత్త మార్గదర్శకాల పకడ్బందీ అమలుకు చర్యలు

ప్రభాతవార్త, సూర్యాపేట :

మిల్లర్లకు ధాన్యం కేటాయించే విషయంలో నూతన విధానాలకు ప్రభుత్వము శ్రీకారం చుట్టింది. మిల్లర్లు సిఎంఆర్ ఇచ్చే విషయంలో నిర్లక్ష్యం వహించడంతో ప్రభుత్వము కఠినంగా వ్యవహరిస్తుంది. ముఖ్యంగా డిఫాల్ట్ మిల్లర్ల విషయంలో కఠినంగా వ్యవహరించాలని నిర్ణయించింది. డిఫాల్ట్ మిల్లరన్లకు ఈ వానాకాలం ధాన్యన్ని కేటాయించే సమస్య లేదని తీర్మానించింది. బ్యాంకు గ్యారంటీతోనే మిల్లర్లకు ధాన్యం కేటాయించాలంటూ ఉత్తర్వులు జారీ చేసింది. గత కొంతకాలంగా సీఎంఆర్ ఇచ్చే విషయంలో మిల్లర్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వము అనేక దఫాలు గడువు ఇచ్చినప్పటికి ఉపయోగించుకోకుండా సీఎంఆర్ ఇవ్వకుండా పట్టనట్లుగా వ్యవహరించారు. సీఎంఆర్ ఇవన్నీ మిల్లర్లపై కేసులు కూడా పెట్టారు. ముందుగా నోటీసులు జారీ చేసి

## హోటల్స్‌పై ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు

-పలు హోటల్ యజమానులకు జరిమానా, నోటీసులు జారీ

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

జిల్లా ఫుడ్ సేఫ్టీ డెసిగ్నేటెడ్ ఆఫీసర్ సుమన్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ స్వాతిలు మున్సిపల్ అధికారులతో కలిసి శనివారం పట్టణంలోని హోటల్స్ పై జాయింట్ ఇన్స్పెక్షన్ నిర్వహించారు. హోటల్‌లో పారిశుధ్ధ్య నిర్వహణ, ఆహార పదార్ధాల నిల్వ, అందులో పని చేసే హోటల్



2లో...

## ఓటర్ల ముసాయిదా జాబితా విడుదల

ఉమ్మడి నల్లగొండ జిల్లా లెక్కలివే

మహిళా ఓటర్లే అధికం



2లో..

ప్రభాతవార్త, నల్గొండ బ్యూరో :

ఉమ్మడి నల్గొండ జిల్లా ఓటర్ల ముసాయిదా జాబితాను ప్రకటించారు. జిల్లాలో 29.64 లక్షల పైనే ఓటర్లు ఉన్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు ఉండటంతో ఈ సంఖ్య మరికొంత పెరిగే అవకాశం ఉంది. పురుష ఓటర్ల కంటే

## బ్యాంకు గ్యారెంటీతో ధాన్యం కేటాయింపు

(మొదటి పేజీ తరువాయి..)

సమాధానాలు ఇవ్వాలని కోరారు. అయినప్పటికీ మిల్లర్లు పెడచెవిన పెట్టడంతో కేసులు పెట్టాల్సిన పరిస్థితి నెలకొంది. అయినా మిల్లర్లు మొండికి వేయడంతో ఈ వానాకాలం డిఫాల్ట్ మిల్లర్లకు ధాన్యం కేటాయించే విషయంలో కఠినమైన నిర్ణయాలను తీసుకున్నారు. బ్యాంకు గ్యారంటీతోనే మిల్లర్లుకు ధాన్యం కేటాయించాలని ప్రభుత్వము నిర్ణయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే ధాన్యం కొనుగోలుకు వేరు వేరుగా కేంద్రాలు ప్రారంభించారు. ధాన్యం కొనుగోలు కొనసాగుతూనే ఉంది. ప్రభుత్వము మద్దతు ధర కూడా ప్రకటించింది. ధాన్యం దిగుబడి పెరగడము మిల్లులకు కెపాసిటీకి మించి ధాన్యాన్ని ఇవ్వడంతో సీఎంఆర్ ఇచ్చే విషయంలో అవకతవకలు జరిగినట్లు ప్రభుత్వం గుర్తించి కఠిన నిర్ణయాలు తీసుకుంది. సీఎంఆర్ ధాన్యానికి బ్యాంకు గ్యారెంటీ లింకు పెడుతూ ప్రభుత్వము నిర్ణయించింది. బ్యాంకు గ్యారెంటీ లేదా సెక్యూరిటీ డిపాజిట్ చేసిన మిల్లర్లకే ధాన్యం ఇవ్వనున్నారు. వానాకాలం సీజన్లో ధాన్యం కొనుగోలుకు సంబంధించి విధానాలను ప్రభుత్వము విడుదల చేసింది. ధాన్యం కొనుగోలు, సన్న ధాన్యము, ఔటర్న్, మిల్లులకు ధాన్యం కేటాయింపు, మిల్లింగ్ చార్జీలు సిఎంఆర్ అంశాలపై నూతన మార్గదర్శకాలను ప్రకటించింది. ఇంతకుముందు సీఎంఆర్ ఇవ్వకుండా బకాయి పడ్డ డిఫాల్ట్ మిల్లర్లకు ఈ వానాకాలంలో ధాన్యం కేటాయింపులు ఉండవు. మిగిలిన మిల్లర్లకు మూడు కేటగిరిలుగా విభజించి సీఎంఆర్ విషయంలో గత చరిత్రను పరిగణలోకి తీసుకొని అందుకు అనుగుణంగా బ్యాంకు గ్యారంటీలను నిర్ణయించింది. ప్రభుత్వము నిర్ణయించిన గడువులోగా ధాన్యాన్ని మిల్లింగ్ చేసి ఎఫ్‌సిఐకి సీఎంఆర్ ఇచ్చిన మిల్లర్లు తమకు కేటాయించిన ధాన్యము విలువలకు 10 శాతం బ్యాంకు గ్యారంటీ లేదా 25% సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుంది. గతంలో సీఎంఆర్ ఇవ్వకుండా ఉండి అపరాధ రుసుముతో బకాయి సిఎంఆర్ అప్పగించిన మిల్లర్లు 20% బ్యాంకు గ్యారంటీ లేదా 25% సెక్యూరిటీ డిపాజిట్‌గా చెల్లించాలి. బకాయి సిఎంఆర్‌ను 100% అప్పగించినప్పటికీ 25% బ్యాంకు గ్యారంటీ ఇవ్వాలి. కేటాయించే ధాన్యాన్ని అదనంగా 25% బ్యాంకు గ్యారంటీ లేదా 25% సెక్యూరిటీ డిపాజిట్ ఇవ్వాల్సి ఉంటుంది. ఈ మూడు నిబంధనలు తప్పనిసరిగా మిల్లర్లు పాటించాల్సి ఉంది. ఇది ఇలా ఉండగా మిల్లింగ్ చార్జీలు పెంచాలని మిల్లర్ల డిమాండ్‌ను ప్రభుత్వము పరిగణలోకి తీసుకుంది. అయితే పలు షరతులు విధించింది. సన్న దొడ్డు రకాల బియ్యానికి క్వింటాలుకు 10 రూపాయలు మిల్లింగ్ చార్జీ కింద ఇస్తుండగా ఇకనుంచి దొడ్డురకానికి 30 రూపాయలు, సన్న రకానికి 40 రూపాయలు ఇవ్వాలని నిర్ణయించారు. గడువులోగా సీఎంఆర్ ఇచ్చిన బిల్లులకు మాత్రమే పెంచిన మిల్లింగు చార్జీలు వర్తించనున్నాయి. గడువు ముగిసిన తర్వాత సీఎంఆర్ ఇస్తే మిల్లింగు చార్జీలు వర్తించవని ప్రభుత్వము పేర్కొంది. ఇది ఇలా ఉండగా సన్న రకం ధాన్యం గుర్తించటం, కొనుగోళ్ళు చేసేటప్పుడు ఎదురయ్యే సమస్యలను పరిష్కరించే బాధ్యత ఏకఃఒకు ప్రభుత్వము అప్పగించింది. ధాన్యం కొనుగోళ్లలో సమస్యలు ఉత్పన్నమవుతే 48 గంటల్లో మిల్లర్లు ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు. ఏఈఓలు సమస్యలను పరిష్కరిస్తారు. ప్రతి మిల్లుకు ఒక ఏఈఓను కేటాయించారు. ఏఈఓల నిర్ణయాల్లో సమస్యలు తలెత్తితే జిల్లా స్థాయిలో రెండు కమిటీ కాగా రెండవది డిస్ట్రిక్ లెవల్ కమిటీ, రెవెన్యూ డివిజనల్ కమిటీలో అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్, డిప్యూటీ తాసిల్దార్‌లో ఉంటారు. జిల్లా స్థాయి కమిటీలు జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ఉంటారు. ఈరెండు కమిటీలు ధాన్యం కొనుగోళ్లలో వచ్చే సమ్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తారు. కాగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 100కు పైగా డిఫాల్ట్ మిల్లులు ఉన్నాయి. వీటికి ధాన్యము కేటాయించకుండా పక్కన పెట్టేందుకు అధికారులు నిర్ణయించారు. సూర్యాపేట జిల్లాలో సీఎంఆర్‌లో భాగస్వామ్యం అవుతున్న పచ్చిబియ్యం 24 ఉండగా బాయిల్డ్ బియ్యం మిల్లులు 40 ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో పచ్చి బియ్యం మిల్లులు 22 ఉండగా బాయిల్డ్ బియ్యం మిల్లులు 63 ఉన్నాయి.

యాదాద్రి భువనగిరి జిల్లాలో పచ్చి బియ్యం మిల్లులు 12 ఉండగా బాయిల్డ్ బియ్యం మిల్లులు 35 ఉన్నా యి. ప్రభుత్వం విధించిన షరతులను మిల్లర్లు పాటించకపోతే నేరుగా గోదాములకు తరలించేందుకు అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. ఈ మేరకు ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా గోదాములను పరిశీలించారు. ఖాళీ స్థలాలను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ నిబంధనల కారణంగా డిఫాల్ట్ మిల్లర్స్ ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించారు. కొత్త మిల్లులను నిర్మించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తుంది. కొత్త మార్గాల్లో సిఎంఆర్ కేటాయించేందుకు ప్రయత్నిస్తున్నారు.

ఏది ఏమైనప్పటికీ బ్యాంకు గ్యారంటీతో మిల్లర్లకు ధాన్యం కేటాయింపు జరుగుతుందని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో డిఫాల్ట్ మిల్లుల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. ప్రభుత్వ కఠిన నిబంధనలు మిల్లర్లకు మింగుడు పడటం లేదు. ప్రభుత్వం కూడా ఈ వానాకాలంలో డిఫాల్ట్ మిల్లులపై కఠినంగా ఉండాలని నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేసింది.

## ఆగిన ఆసరా..

(మొదటి పేజీ తరువాయి..)

మంజూరుకు నోచుకోవడం లేదు, ప్రభుత్వం ఒకవైపు నిలువ నీడ లేక నిరాశ్రయులైన బాధితులకు ఆపన్నహస్తం అందించి అండగా నిలవడంలో ఎన్ని ప్రయప్రాయాసాలు ఎదురైనా ఆసరా పెన్షన్ల కింద పెన్షన్ డబ్బులు మంజూరు చేస్తుండేది. ఇటీవల నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి పెన్షన్లు మంజూరు చేయాలంటూ గీత, నేత, ఎయిడ్స్, లెప్రసీ, ఫైలేరియా, బాధితుల కింద పెన్షన్ పొందుతూ చనిపోయిన ఇంటి యజమాని స్థానంలో యజమానురాలు ధరఖాస్తులు చేసుకుని నెలలు గడిచిపోతున్న పెన్షన్ల మంజూరికి ప్రభుత్వం నుంచి అనుమతులు రావడం లేదంటూ క్షేత్రస్థాయి అధికారులు పేర్కొంటుండడంతో బాధితులు నిత్యం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ చెప్పుల అరిగేలా తిరుగుతున్న పరిస్థితులు యాదాద్రి భువనగిరి జిల్లాలో అనేక మండలాల్లో కనిపిస్తుంది. వాస్తవంగా వృద్ధాప్య పెన్షన్ పొందుతూ విధి వక్రీకరించి ఇంటి యజమాని చనిపోతే యజమానురాలికి తక్షణమే వితంతు, లేదా వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేస్తున్న అధికారులు ఇతర పెన్షన్ల కింద పెన్షన్ డబ్బులు పొందుతున్న యజమానులు చనిపోయిన యజమానుల భార్యలు పెన్షన్ల మంజూరు కోసం ధరఖాస్తులు పట్టుకుని జిల్లా కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో ధరఖాస్తులు పెట్టుకున్నా తమకు న్యాయం జరగడం లేదని పలువురు లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత 10 నెలలుగా నూతన పెన్షన్లు మంజూరు కాకపోవడమే కాకుండా పెన్షన్ల మంజూరిలో ప్రభుత్వం నిబంధనలు ద్వందా విధానాల వైఖరిని వెల్లడిస్తుండడంతో నిలువ నీడ లేని నిరుపేద అర్హులైన ఉన్న పెన్షన్ లబ్ధిదారులు, కన్నీళ్ళు తూడ్చే నాధుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగాయాదాద్రి భువనగిరి జిల్లాలో 37,831 మంది వృద్ధాప్య పెన్షన్, వితంతు పెన్షన్ల కింద 37,386, దివ్యాంగుల పెన్షన్ కింద 13,067, గీత కార్మికుల పెన్షన్ కింద 5,816 మందికి, చేనేత కార్మికుల పెన్షన్ కింద 3172 మందికి, ఒంటరి మహిళల కింద 2521 మందికి, బీడీ కార్మికుల కింద 920 మంది చొప్పున పెన్షన్లు పొందుతున్నట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి 57 యేండ్లు నిండి అర్హులైన పెన్షన్ లబ్ధిదారులందరికి నూతన వృద్ధాప్య పెన్షన్లతో వృద్ధాప్య పెన్షన్ పొందుతూ విధి వక్రీకరించి ఇంటి యజమానులు చనిపోతే భార్యకు మంజూరు అవుతున్న వితంతు పెన్షన్ల తరహాలోనే నేత, గీత, ఎయిడ్స్, పెప్రసీ, బోధకాలు పెన్షన్లు పొందుతూ ఇంటి యజమాని చనిపోతే భార్యలకు పెన్షన్లు మంజూరు చేసేలా మార్గదర్శకాలను సవరణ చేసి బాధితులకు ఏ మేరకు ఆపన్నహస్తం అందిస్తారో వేచిమాడాల్సిందే.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

ప్రభాతవార్త, సూర్యాపేట :

జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హైదరాబాద్‌లోని సచివాలయం నుంచి ధాన్యం కొనుగోలుపై రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ధాన్యం కొనుగోలుపై తీసుకోవాల్సిన చర్యల గురించి పౌరసరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డి.ఎస్.చౌహాన్ అధికారులకు సూచించారు.

మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని, ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని అన్నారు. సన్నరకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్ 500 రూపాయల బోనస్ ప్రకటించిందని తెలిపారు. జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ప్యాడీ క్లీనర్, ఇతర సామాగ్రి వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని అన్నారు. దొడ్డు రకం ధాన్యం సన్న రకం కొనుగోలు కేంద్రాలకు ఎట్టిపరిస్థితుల్లోనూ రావద్దని అన్నారు. జిల్లాలో రైస్ మిల్లర్ల వద్ద తాళ్ళు పేరుతో ఎటువంటి ధాన్యం కోతలు జర్గవద్దని కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన తర్వాత కొనుగోలు చేయాలని, రైతుకు ఎటువంటి నష్టం రావడానికి వీలు లేదని ప్రతి స్పష్టం చేశారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలను విస్తృతంగా ప్రచారం చేయాలని రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని మంత్రి సూచించారు. జిల్లాలోని రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయింపు కోసం బ్యాంకు గ్యారంటీ తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేసిందని, వీటిని కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు.

రైస్ మిల్లర్లతో సమావేశాలు నిర్వహించాలని, జీఓ 27పై చర్చించాలని, రైస్ మిల్లర్లచే బ్యాంక్ గ్యారెంటీ సమర్పిస్తామని అండర్ టేకింగ్ తీసుకొని ధాన్యం కేటాయింపు చేయవచ్చని అన్నారు. రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారెంటీ సమర్పించని పక్షంలో జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం భద్ర పరిచేందుకు అనువైన మేర ఇంటర్మీడియట్ గో డౌన్ సన్నద్ధం చేయాలని, ప్రతిజిల్లాలో ధాన్యం కొనుగోలు ఫోన్ నెంబర్‌తో కూడిన గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు.

గతంలో ఎన్నడూ లేని విధంగా 48 గంటల్లో చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. పక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా బార్డర్ల వద్ద చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అదనపు కలెక్టర్ రెవెన్యూ పి. రాంబాబు మాట్లాడుతూ జిల్లాలో 266 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసామని తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు 27 పై రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించామని, ముందుగా రైస్ మిల్లర్లు అండర్ టేకింగ్ సర్పించి తర్వాత బ్యాంకు గార్యంటీలు సమర్పించాలని సమాచారం అందించామని అన్నారు. ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

ఈ సమావేశంలో డియస్ఓ రాజేశ్వర్, డిసిఓ పద్మజ, మెప్మా పిడి రేణుక, డియమ్ మార్కెట్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## హోటల్స్‌పై ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు

(మొదటి పేజీ తరువాయి..)



సిబ్బంది శుభ్రతపైన, నిల్వచేసే పాడైపోయేటటువంటి ఆహార పదార్థాలను చూసి ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలను పాటించకుండా ప్రజారోగ్యం పరిరక్షణలో భాగంగా హోటల్స్ యజమానులకు ఈ క్రింది విధంగా జరిమానా విధించారు. మధురం రెస్టారెంట్‌కు రూ.10వేలు, మండి బిర్యానీ హోటల్‌కు రూ.7వేలు, శివ ఉడిపి హోటల్‌కు రూ.15వేలు అనంతరం హోటల్ యజమానులకు నోటీసును జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫుడ్ సేఫ్టీ డెసిగ్నేటెడ్ ఆఫీసర్ సుమన్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ స్వాతి త్రుపాలకు సంఘం కంట్రీ ఇన్స్పెక్టర్ రజిత, జవాన్లు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## ఓటర్ల ముసాయిదా జాబితా విడుదల

(మొదటి పేజీ తరువాయి..)

మహిళా ఓటర్ల సంఖ్యలో పెరుగుదల ఉంది. కేంద్ర ఎన్నికల సంఘం ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని ఈ ఏడాది ఆగస్టు 20వ తేదీన మొదలు పెట్టింది. రెండు రోజుల కిందట ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా పోలింగ్ కేంద్రాల్లో రెండు రోజుల కిందటే సవరించిన ఓటర్ల జాబితా ముసాయిదాను ప్రకటించింది. అయితే యువతకు ఓటు హక్కు కల్పించేందుకు, కొత్తగా ఓటు నమోదు చేసుకునేందుకు 18 ఏళ్ల నిండే వారికి వచ్చే ఏడాది (2025) జనవరి వరకు అవకాశం కల్పిస్తోంది. సుమారు మూడు నెలల పాటు చేపట్టిన ఓటరు జాబిత సవరణ తర్వాత ముసాయిదా జాబితా మేరకు ఉమ్మడి జిల్లాలో (నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి)ని పన్నెండు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 29,64,913 మంది ఓటర్లు ఉన్నట్లు లెక్క తేల్చారు. ఈ జాబితాలోని తప్పులను సవరించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం గడువు పెట్టింది. ఈ నెల 24వ తేదీలోపు అభ్యంతరాలను, తప్పులు, పొరపాట్లను సవరించనున్నారు. వచ్చే ఏడాది జనవరి 6వ తేదీన తుది ఓటరు జాబితాను ప్రకటిస్తారు.

### పెరగనున్న ఓటర్లు...

జిల్లా వ్యాప్తంగా అసెంబ్లీ ఎన్నికల నాటికి, ముసాయిదా ఓటరు జాబిత ప్రకటన నాటికి ఓటర్ల సంఖ్య పెరిగింది. వచ్చే ఏడాది జనవరి దాకా ఓటరు నమోదుకు అవకాశం ఉన్నందున ఓటర్లసంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉంది. వచ్చే ఏడాది మొత్తంగా మూడు ఎన్నికలు జరుగాల్సి ఉంది. పార్టీలకు అతీతంగా జరిగే గ్రామ పంచాయతీలతో పాటు, మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికలు, మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలకు ఎన్నికలు జరుగాల్సి ఉంది. దీంతో అర్హులైన వయోజనులందరూ ఓటును నమోదు చేసుకునేలా ప్రభుత్వం ప్రచారం చేస్తోంది. ఒక్క నల్గొండ జిల్లా విషయానికి వస్తే ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలైన దేవరకొండ, నాగార్జునసాగర్, మిర్యాలగూడెం, నల్గొండ, మునుగోడు, నకిరేకల్ పరిధిలో 38,123 మంందది ఓటర్లు పెరిగారు. వార్షిక ఓరు జాబితా ప్రత్యేక సవరణలో భాగంగా ఓటర్ల జాబితాలో తొలగింపులు, చేర్పులు తదితర సవరణలు చేపడుతోంది. అసెంబ్లీ ఎన్నికల నాటికి ఈ ఆరు నియోజకవర్గాల్లో 16.64 లక్షల మంది ఓటర్లు ఉండగా.. జాబితా సవరణ తర్వాత అది 15.02 లక్షలకు చేరింది. జనవరి 6వ తేదీన తుది జాబితా ప్రకటన వరకు ఒక్క నల్గొండ జిల్లాలోనే సుమారు లక్ష దాకా ఓటర్ల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికార యంత్రాంగం అంచనా వేస్తోంది. ప్రధానంగా గ్రామ పంచాయితీ ఎన్నికలను దృష్టిలోకి తీసుకొని.. కొత్త ఓటర్లను చేర్పించే పని జోరుగా సాగుతోంది. ఉపాధి కోసం వివిధ ప్రాంతాలకు వలసలు వెళ్లిన వారిపేర్లను కూడా చేర్పించే పనిలో ఆయా గ్రామాల నాయకులు ఉన్నారు.

### మహిళా ఓటర్లే అధికం...

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఓటర్ల సంఖ్య ముప్పై లక్షల మార్క్ దాటడం కాయమని అధికార యంత్రాంగం అంచనాలోన్ల ఉంది. ముసాయిదా జాబితా ప్రకారమే ప్రస్తుతం 29,64,913 మంది ఓటర్లు ఉన్నారు. జనవరి 6వ తేదీన తుది ప్రకటన చేయనున్నారు. 2025 జనవరి నాటికి 18 సంవత్సరాలు వయస్సు నిండే వారు ఆన్‌లైన్‌లో, ఆఫ్‌లైన్లో కొత్తగా ఓటు కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.

దీనికి ఈ నెల 28వ తేదీ వరకు గడువు ఉంది. కాబట్టి ఉమ్మడి జిల్లా ఓటర్లు 30 లక్షలు దాటే వీలుందని అంటున్నారు. ముసాయిదా జాబితా ప్రకారం నల్గొండ జిల్లాలో 15,02,203 మంది ఓటర్లు సూర్యాపేట జిల్లాలో 10,04,284 మంది, యాదాద్రి భువనగిరి జిల్లాలో 4,58,426 మంది మొత్తంగా 29,64,913 మంది ఓటర్లు ఉన్నారు. కాగా వీరిలో ట్రాన్స్ జెండర్ ఓటర్లు 204 మంది ఉన్నారు.

మూడు జిల్లాల్లో పురుష ఓటర్లు 14,58,709 మంది ఉండగా, మహిళా ఓటర్లు 15,06,000 మంది ఉన్నారు. పురుషుల కన్నా మహిళా ఓటర్లు 47,291 మంది ఎక్కువగా ఉన్నారు. వచ్చే ఏడాది జనవరి 6 తర్వాత ప్రకటించనున్న తుది జాబితా తర్వాత ఓటర్ల సంఖ్యలో మార్పులు ఉంటాయి.

# సంస్థాన్‌లో యధేచ్ఛగా కల్తీ మద్యం విక్రయాలు

### కింగ్ ఫిషర్ బీరు బాటిల్‌లో నాచు

### ఎక్సైజ్ అధికారుల కన్ను సన్నల్లోనే కల్తీ మద్యం విక్రయాలు..!

### నారాయణపురంలోని మహంకాళి వైన్స్‌లో సంఘటన

**సంస్థాన్‌నారాయణపురం, నవంబర్ 2 ప్రభాతవార్త** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్‌నారాయణపురం మండలం కల్తీ మద్యం విక్రయాలకు అడ్డాగా మారింది. స్థానిక మహంకాళి వైన్ షాపులో శనివారం ఉదయం ఓ వ్యక్తి కింగ్ ఫిషన్ కంపెనీకి చెందిన ఆరు బీర్లను కొనుగోలు చేశాడు. ఇంటికి వెళ్లిన తర్వాత తాగేందుకు బీరును పరిశీలించగా అందులో పూర్తిగా నాచుతో నిండి ఉంది. దీంతో ఖంగుతిన్న మద్యం ప్రియుడు తిరిగి బాటిల్‌ను తీసుకుని సదరు వైన్స్ షాపు వద్దకు వెళ్లారు. షాపు నిర్వాహకులు ఒక్క సారిగా మద్యం ప్రియులను కంగుతినిపించేలా నిర్లక్ష్యపు సమాదానం చెప్పి ఎదురు దాడికి దిగినట్లు సదరు వ్యక్తులు మీడియాకు వెళ్లడించారు. మా వద్ద కొనుగోలు చేసినట్లు ఏ ఆదారం ఉందని ఎదురు దాడికి దిగారన్నారు. ఈ విషయాన్ని మద్యం ప్రియులు ఎక్సైజ్ శాఖ అధికారులకు తెలుపగా





వారు సైతం అదే తరహా సమాదానం చెప్పడంతో మద్యం ప్రియులు అవాక్కయ్యారు. ఇదంతా ఎక్సైజ్ శాఖ అధికారుల కను సన్నల్లోనే జరుగుతుందని తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. ఇదంతా జరుగుతున్నా షాపు నిర్వాహకులపై ఎలాంటి చర్యలకు ఉపక్రమించకపోవడంతో ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్యంకు అద్దం పడుతుందని పలువురు ఆరోపణలు చేస్తున్నారు. గతంలో సైతం నారాయణపురం కేంద్రంగా కల్తీ మద్యం విక్రయాలు జోరుగా సాగాయి. అయినా అధికారులు నామ మాత్రపు కేసులు చేసి చేతులు దులుపుకున్నారని, ఈ విషయంపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని మద్యం ప్రియులు డిమాండ్ చేశారు.

## ఎస్.లింగోటం రోడ్డుకు ఇరువైపుల హద్దురాళ్లు ఏర్పాటు చేయాలి



**చౌటుప్పల్, నవంబర్ 2 ప్రభాతవార్త** చౌటుప్పల్ మున్సిపాలిటీలోని లింగోజిగూడెం నుంచి ఎస్.లింగోటం గ్రామానికి వెళ్లే రోడ్డు ఇరువైపు ప్రభుత్వ సర్వేయర్ చేత సర్వే చేయించి హద్దురాళ్లను ఏర్పాటు చేయాలని కోరుతూ ఆ గ్రామానికి చెందిన పలువురు రైతులు తహశీల్దార్‌కు శనివారం వినతి పత్రం అందజేశారు. రోడ్డుకు ఇరువైపుల అనా ్యక్రాంతానికి గురౌ తుందని, వెంటనే చర్యలు తీసుకుని హద్దురాళ్లను ఏర్పాటు చేయాలన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో పి.శ్రీనివాస్‌రెడ్డి, రంగయ్య, శెట్టయ్య, బాలరాజు, కెఎం.రెడ్డి, శేఖర్‌రెడ్డి, గణేష్, దామోదర్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి తదితరులున్నారు.

## అర్హులందరికీ రేషన్ కార్డులు అందించాలి : గోశిక స్వామి



**చౌటుప్పల్, నవంబర్ 2 ప్రభాతవార్త** అర్హులైన పేద ప్రజలకు రేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు, పెన్షన్లు మంజూరు చేయాలని సిపిఎం సీనియర్ నాయకులు గోశిక స్వామి డిమాండ్ చేశారు. స్థానిక సిపిఎం పార్టీ పదో వార్డు మహాసభ లోకమోని మల్లేశం అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి నేటి వరకు అమలు చేయకుండా పేద ప్రజలను మోసం చేసేందుకు కుట్ర పన్నుతునందన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత 10 ఏళ్ల నుంచి రేషన్ కార్డులు లేక ఇబ్బందులకు గురౌతున్నారన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యరద్శిగా కందగట్ల ఆనంద్, సహాయ కార్యదర్శులుగా కలకుంట్ల శివ, లోకమోని మల్లేశంలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో సిపిఎం సీనియర్ నాయకులు గోశిక కరుణాకర్, గోశిక అంజయ్య, మలిగె ముత్యాలు, గుర్రం బాలరాజు, జెల్లా శ్రీను, గజ్జల రాజు, గోశిక సుమతి, దేప అలివేలు, చింతల మధుసూదన్‌రెడిడ, కందగట్ల లలిత తదితరులు పాల్గొన్నారు.

## బర్రెలు మేపడానికి వెళ్లి..శవమైన వ్యక్తి

*బీబీనగర్, నవంబర్ 2 ప్రభాతవార్త*



బర్రెలు మేపడానికి వెళ్లిన వ్యక్తి శవమై కనిపించడంతో కుటంుబ సభ్యుల రోధనకు అవదులు లేకుండా పోయిన సంఘటన మండలంలోని గుర్రాలదండి గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ధరావత్ హరిలాల్(చోటే) శుక్రవారం బర్రెలు మేపడానికి వెళ్లి ఎంతకీ తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఎంత వెతికినా ఆచూకీ తెలవకపోవడంతో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. శనివారం సాయంత్రం గుర్రాలదండి సమీపంలోని మూసీ కాలువలో శవమై కనిపించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## కన్నుల పండుగగా ఫ్రెషర్స్‌డే వేడుకలు

*బీబీనగర్, నవంబర్ 2 ప్రభాతవార్త*



బీబీనగర్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ సాయుధ దళాల గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం 2024-25 అడ్మిషన్ల తీసుకున్న విద్యార్థినీలను స్వాగతం పలికే వేడుకలను (ఫ్రెషర్స్‌డే) ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మోడలింగ్ చేశారు. డ్యాన్స్, పాటలతో పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డా॥జి.నిరూప కళాశాలలో విద్యా ప్రమాణాలతో పాటు కాలేజి కో కర్రికులం అక్టివిటీస్ గురించి వివరించారు. అదే విధంగా పూర్వ విద్యార్థుల ఘనతను గుర్తు చేస్తూ కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రిన్సిపల్ డా॥కె.శ్రీలత, ఇతర అధ్యాపక, అధ్యాపకేతర బృందం తదితరులు పాల్గొన్నారు.

## హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డికి ఘన సన్మానం

*పెద్దవూర, నవంబర్ 2 ప్రభాతవార్త:*

హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి మార్కెట్ చైర్మన్‌గా ఎన్నికయిన తరువాత మొదటి సారి సొంత గ్రామమైన చలకుర్తికి రావడంతో గ్రామస్తులు, కార్యకర్తలు భారీ ఎత్తున ర్యాలీ తీసి స్వాగతం పలికారు. అనంతరం పూలమాలతో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తుమ్మలపల్లి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గోదాల నారాయణరెడ్డి, బైకాని లక్ష్మయ్య, గగ్గనపల్లి సాంబార్ రెడ్డి, మోహన్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, సల్ల హనుమంత్ రెడ్డి, పిల్లి శంకర్, రామచంద్రు,మల్లేపల్లి నరేందర్, బూరుగు పూర్ణయ్య, బూరుగు సైదులు, రవి, సైదులు, గుడారి, లక్ష్మయ్యలు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# గంజాయి స్వాధీనం

### - వ్యక్తి అరెస్ట్, కేసు నమోదు



**మేళ్లచెరువు నవంబర్ 2 ప్రభాతవార్త** మేళ్లచెరువు పోలీస్ స్టేషన్‌లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఇంఛార్జ్ సిఐ రామకృష్ణారెడ్డి, ఎస్ఐ పరమేష్‌లు మాట్లాడుతూ శనివారం ఉదయం 6 గం. లకు మండల కేంద్రంలోని మేళ్లచెరువు నుంచి హుజూర్‌నగర్‌కు వెళ్లే దారిలో సిమెంట్ ట్యాంకర్ లారీలో డ్రైవర్ వద్ద నుంచి గంజాయి 252 గ్రాములు స్వాధీనం చేసుకున్నామని, డ్రైవర్ సింహాద్రి నాగరాజును అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసి కేసు నమోదు చేశామని తెలిపారు. కేసులో భాగంగా డ్రైవర్ నాగరాజు ను విచారించగా మేళ్లచెరువులో ఉన్న తన ముగ్గురు స్నేహితుల కోసం ఒరిస్సా నుంచి గంజాయి తెచ్చానని తెలిపాడన్నారు. మేళ్లచెరువులో ఉన్న డ్రైవర్ ముగ్గురు స్నేహితుల కోసం గాలిస్తున్నామని, గంజాయి తెపి ్పంచుకున్న ఆ ముగ్గురిని కూడా అదుపులోకి తీసుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నామని సిఐ, ఎస్ఐలు తెలిపా రు. ఈ సమావేశంలో పోలీస్ సిబ ్బంది పాల్గొన్నారు.

## ట్రావెల్స్ బస్సును ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు

### -30 మందికి గాయాలు, నలుగురు పరిస్థితి విషమం





**కోదాడ ప్రభాతవార్త:** పట్టణంలోని కటకమ్మ గూడెం రోడ్డు వద్ద శనివారం తెల్లవారు జామున ఓ ప్రైవేటు ట్రావెల్ బస్సును ఆర్టీసీ బస్సు వెనుకనుంచి ఢీ కొనడంతో సుమారు 30 మందికి పైగా గాయాలైన ఘటన చోటు చేసుకుంది. హైదరాబాదు నుంచి(రాజమండ్రి) గోకవరంకు ప్రయాణికులతో వెళుతున్న మహి ట్రావెల్స్ బస్సు కోదాడ సమీపంలోకి రాగానే ప్రయాణికులు వాష్ రూమ్‌కి వెళ్తానంటే పక్కన ఆపడంతో వెనుక నుంచి వస్తున్న ఆర్టీసీ సూపర్ లగ్జరీ బస్సు వేగంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో రెండు బస్సుల్లోని ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి. గాయాలైన వారిని కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి 25 మందిని తరలించారు. మరో ఆరుగురిని కోదాడలోని ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. వారిలో నలుగురు పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం విజయవాడకు తరలించారు. ప్రమాదానికి కారణం ఆగి ఉన్న బస్సు ఒక్కసారిగా రోడ్డుమీదికి రావడంతోనే జరిగినట్లు సమాచారం. వెంకటేశ్వరరావు, కే.మణి, దానియేలు, పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాదులోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. నవ్య, ఆదిత్య, తేజ, డేవిడ్ కోదాడలోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. వీరి పరిస్థితి కూడా విషమంగా ఉందని వైద్యులు తెలిపారు.

## గాంధీ నగర్ తండాలో రోడ్డు ప్రమాదం ఒకరికి గాయాలు



**సంస్థాన్‌నారాయణపురం, నవంబర్ 2 ప్రభాతవార్త** సంస్థాన్‌నారాయణ పురం మండలం గాందీనగర్ తండా రోడ్డులో నరేందర్‌రెడ్డి తోట వద్ద శనివారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ట్రాక్టర్, మోటార్ సైకిల్ ఢీకున్న ప్రమాదాలో కరంటోతు నరేష్‌కు గాయాలు కాగా చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

# 4న జరిగే మాదిగల ధర్మ యుద్ధ మహాసభను జయప్రదం చేయాలి



ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ నూతన కమిటీని ఎన్ను కోవడం జరిగింది. ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ అధ్యక్షులు కొత్తపల్లి వెంకటేశ్వర్లు మాదిగ, ఉపాధ్యక్షులుగా సోమపంగు వినోద్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా రెమిడాల రాజేష్ మాదిగ, కార్యదర్శిగా కత్తి నాగయ్య మాదిగ, రెమిడాల వంశీ మాదిగ, సహాయ కార్యదర్శిగా సోమపంగు సాయికిరణ్ మాదిగ, కోశాధికారిగా కొత్తపల్లి నరసయ్య మాదిగ, ప్రచార కార్యదర్శిగా రవితేజ మాదిగ, సిద్దెల సిద్దు మాదిగ, కత్తి వేణు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

మునగాల ప్రభాతవార్త:

మండల పరిధిలోని విజయరాఘవపురం గ్రామంలో శుక్రవారం ఎంఎస్‌పి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ ఆధ్వర్యంలో నూతన ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ ఎన్నిక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీ ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, ఎంఎస్‌పి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మందకృష్ణ మాదిగ సుదీర్ఘంగా కాలంగా 30 సంవత్సరాల పోరాటంలో ఆగస్టు 1న సుప్రీంకోర్టు ద్వారా రాష్ట్రాలు వర్గీకరణ చేసుకోవచ్చుని తీర్పు ఇవ్వడం జరిగిందన్నారు. అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మొట్టమొదటగా తెలంగాణలోనే వర్గీకరణ అమలు చేస్తామని చెప్పి మాట తప్పేడని, అతనికి అతని ప్రభుత్వానికి సరైన గుణపాఠం త్వరలో చెప్పబోతున్నామని అన్నారు. ఈనెల 4న నల్లగొండలో జరిగే ధర్మ యుద్ద మహాసభకు అత్యధికంగా ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు హాజరుకావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువ జన సంఘం గౌరవ సలహాదారులు రెమిడాల లింగయ్య మాదిగ, మాజీ ఉప సర్పంచ్ కత్తి కోటయ్య మాదిగ పాల్గొని, అనంతరం విజయరాఘవపురం

# ఆకాశ దీపోత్సవం

నడిగూడెం,నవంబర్2,ప్రభాతవార్త :

కార్తీక మాసంలో భాగంగా శనివారం స్థానిక శ్రీకోదండరామస్వామి ఆలయంలో ఆకాశ దీపోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు ఆలయాన్ని సందర్శించి ఆకాశ దీపోత్సవంలో లోనవేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వరదాచార్యులు, ఎంతో నిష్టతో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఆకాశ దీపోత్సవ కార్యక్రమంలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులయ్యారు. కార్తీకం మాసం ప్రారంభ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేపట్టారు. నడిగూడెం, సిరిపురం, వల్లాపురం, రత్నవరం, శ్రీరంగాపురం, రామచంద్రాపురం, తదితర గ్రామాల్లోని ఆలయాల్లో అభిషేకాలు నిర్వహించారు. భక్తులు అభిషేకాల్లో పాల్గొని పరమేశ్వరుడి కృపకు పాత్రులయ్యారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిసాయి.

## ఆర్‌జిపి బాధితులకు న్యాయం చేయాలి

మునగాల ప్రభాతవార్త:



ఆర్‌జిపి ప్రైవేట్ సంస్థలో ఆన్లైన్ ద్వారా లక్షలాది రూపాయలు ఆర్థికంగా పెట్టుబడి పెట్టి మోసపోయి తీవ్రంగా నష్టపోయిన బాధితులకు ప్రభుత్వం న్యాయం చేయాలని సామాజిక కార్యకర్త గంధం సైదులు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో వారు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆర్‌జిపి ప్రైవేట్ యాప్ సంస్థలో సూర్యాపేట జిల్లాలో అత్యధికంగా బాధితులు నష్టపోయి తీవ్రంగా ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మునగాల మండలంలో పెద్ద ఎత్తున ఆర్‌జిపి సంస్థలో అప్పులు తెచ్చి మరి ప్రజలు పెట్టుబడులు పెట్టారని, తీరా ఆర్‌జిపి కంపెనీ నిర్వాహకులు మోసం చేసి యాప్‌ను ఎత్తివేయడంతో కోట్లరూపాయల్లో ప్రజలు నష్టపోయారని అన్నారు. జిల్లా కలెక్టర్ ఆర్‌జిపి సంస్థ నిర్వాహకులపై కేసు నమోదు చేసి వారి నుండి నష్టపోయిన బాధితులకు వారి డబ్బును తిరిగి అప్పగించాలని వారు ఈ సందర్భంగా కోరారు.

## ఘనంగా నృసింహుని నిత్య కల్యాణం

**మఠంపల్లి నవంబర్ 2 ప్రభాతవార్త** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీ నరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్య క్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్ కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహ మూర్తి, ఆంజనేయా చార్యులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## డీఎస్పీ శ్రీధర్ రెడ్డిని అభినందించిన లారీ అసోసియేషన్ సభ్యులు

కోదాడ ప్రభాతవార్త:



కోదాడ డిఎస్‌పీ శ్రీధర్ రెడ్డి భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పురస్కారాలు అందుకోవాలని తెలంగాణ రాష్ట్ర లారీ అసోసియేషన్ నాయకులు పేర్కొన్నారు. శనివారం డిఎస్పి శ్రీధర్ రెడ్డికి కేంద్ర ప్రభుత్వం చేత ప్రతిష్టాత్మకమైన కేంద్ర హోం మంత్రి దక్షత పురస్కారం అందుకున్న సందరర్భంగా శనివారం డిఎస్‌పి కార్యాలయంలో అభినందనలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. విధి నిర్వహణలో నిబద్ధత, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ సామాజిక సేవా రంగంలో వారు చూపిన ప్రతిభకు గుర్తింపుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారికి పురస్కారాలు అందజేయడం తమకు ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర లారీ అసోసియేషన్ చైర్మన్ రామినేని శ్రీనివాసరావు, ఆల్ ఇండియా మోటార్ ట్రాన్స్ పోర్ట్ మేనేజింగ్ కమిటీ మెంబర్ కనగాల నాగేశ్వరరావు, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఆలేటి రాంబాబు, కోదాడ లారీ అసోసియేషన్ అధ్యక్షుడు తూనం కృష్ణ, యలమందల నరసయ్య, మడతనపల్లి నరసింహారావు, బగ్గా, భూక్యా బాబు, కృష్ణతేజ తదితరులు పాల్గొన్నారు.

## పేద, బడుగు వర్గాల రాజ్యమే సిపిఐ పార్టీ లక్ష్యం

- సిపిఐ 100 సంవత్సరాల ఆవిర్బావ వేడుకను జయప్రదం చేయాలి
- సిపిఐ రాష్ట్ర కార ్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్



**హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 2 ప్రభాతవార్త** పేద, కార్మిక, కర్షక, బడుగు వర్గాల రాజ్య స్థాపనే సిపిఐ పార్టీ లక్ష్యమని సిపిఐ రాష్ట్ర కార ్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ అన్నారు. శనివారం హుజూర్‌నగర్ పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కారల్ మార్క్స కమ్యూనిస్ట్ భావాజాలంతో 1925లో కాన్పూర్‌లో స్థాపించబడిన పార్టీ సిపిఐ అన్నారు. పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు కావస్తున్న తరుణంలో నిర్వహిస్తున్న 100 సంవత్సరాల ఆవిర్బావ వేడుక ఈ నెల 9న హుజూర్‌నగర్ సిపిఐ కార్యాలయంలో ఘనంగా నిర్వహించేందుకు పార్టీ నాయకులు కృషి చేయాలన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యానికి పూర్వమే పుట్టిన సిపిఐ పార్టీ నాడు స్వాతంత్రోద్యమంలో పాల్గొనడమే కాకుండా దేశంలోని కార్మిక, కర్షక, పేదల సమస్యల పరిష్కారం కొరకు పిడికిలెత్తి పోరాడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, నాయకులు కంబాల శ్రీనివాస్, దేవరం మల్లీశ్వరి, గుండు వెంకటేశ్వర్లు, దొంతగాని సత్యనారాయణ, జడ శ్రీనివాస్, యల్లావుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ వార్త



## పాఠశాలల తనిఖీ

నడిగూడెం,నవంబర్2,ప్రభాతవార్త :



మండలంలోని వల్లాపురం, చాకిరాల,శ్రీరంగాపురం గ్రామాలలో శినవారం ప్రభుత్వ పాఠశాలలను మండల విద్యశాఖాధికారి ఉపేందర్‌రావు తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరుశాత పరిశలించారు. పాఠశాల రికార్డులను తనిఖీ చేశారు. యూడైజ్ ప్రకారం విద్యార్థులు ఉన్నారా .. లేదా .. ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని ఆదేశించారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలలకు వచ్చేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీలు నందిగామ రామారావు, రాజుల గురుస్వామి, ప్రధానోపాధ్యాయులు సూరమ్మ, వెంకటేశ్వర్లు, సీహెచ్ వెంకటేశ్వర్లు, రవీందర్, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక, ఆర్థిక సర్వే

నడిగూడెం,నవంబర్2,ప్రభాతవార్త ర్త :



మండల కేంద్రమైన నడిగూడెం చుట్టుపక్కల గ్రామాలలో శనివారం కులగణనలో భాగంగా సామాజిక, ఆర్థిక సర్వేను నిర్వహించారు. అధికారులు ఇంటింటికి వెళ్ళి వివరాలను సేకరించారు. కులగణన ఈ నెల 6 నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో సర్వేను చేపట్టారు. ఇంటింటికి వెళ్ళి సమగ్ర సమాచారాన్ని సేకరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ, ఎమ్మార్వో సరిత, ఎంపీడీవో సయ్యద్‌ఇమామ్, సిబ్బంది పాల్గొన్నారు.

## చెరువుకట్ట మరమ్మత్తులు చేపట్టాలి

నడిగూడెం,నవంబర్2,ప్రభాతవార్త ర్త :



మండలంలోని రామాపురం, ఊరచెరువుకట్ట అధ్వానంగా తయారైనందున మరమ్మత్తులు జరిపించాలని ప్రజలు కోరుతున్నారు. చెరువుకట్టపై నిత్యం ఎంతోంది ప్రయాణిస్తుంటారు. చెరువుకట్టకు ఇరువైపులా గుబురుగా కంపచెట్లు పెరగడం, గుంటలు పడడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. రైతులు పొలాల వద్దకు చెరువుకట్టపై ప్రయాణిస్తుంటారు. పరిస్థితి ఇబ్బందిగా ఉండడంతో ప్రయాణించకలేకపోతున్నారు. కంపచెట్లను తొలగించాలని, గుంతలను పూడ్చి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకుడు ఎం.నర్సింహారావు కోరారు.

# రుణమాఫీపై మాట్లాడే అర్హత బీఆర్ఎస్ పార్టీకి లేదు

కేసిఆర్ పాలనలో రాష్ట్రం అప్పుల కుప్పగా మారింది
బీసీ కులగణన, సమగ్ర కుటుంబ సర్వేలో పార్టీ శ్రేణులంతా భాగస్వాములు కావాలి.
దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్
సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృత సమావేశం
పాల్గొన్న ఎమ్మెల్యేలు,పార్టీ శ్రేణులు
బీసీ కులగణనను పార్టీ శ్రేణులంతా విజయవంతం చేయాలి.
డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్
ప్రతి పక్షాల అసత్య ప్రచారాలను పార్టీ శ్రేణులు తిప్పి కొట్టాలి
నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం
ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలలి
నాగార్జున సాగర్ ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి
కులగణన దేశానికే దిక్సూచి
మిర్యాలగూడ ఎమ్మెల్యే భత్తుల లక్ష్మారెడ్డి

**నల్గొండ, నవంబర్ 02, ప్రభాతవార్త :** రైతు రుణమాఫీపై మాట్లాడే అర్హత బీఆర్ఎస్ పార్టీకి లేదని దేవరకొండ శాసనసభ్యుడు బాలు నాయక్ అన్నారు. శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయ సమీపంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ అధ్యక్షతన జరిగింది. నకిరేకల్ శాసనసభ్యుడు వేముల వీరేశం, నాగార్జున సాగర్ శాసనసభ్యుడు కుందూరు జైవీర్ రెడ్డి మిర్యాలగూడ శాసనసభ్యుడు బత్తుల లక్ష్మారెడ్డి, డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాసరెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డితో కలిసి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలు నాయక్ మాట్లాడుతూ 10 ఏళ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చడని విమర్శించారు. గతంలో బీఆర్ ఎస్ ప్రభుత్వం రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేసిందని విమర్శించారు. ఆలస్యమైన రైతులను రుణమాఫీ పూర్తి చేసి తీరుతామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నల్గొండ జిలల్లాలోని ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదని ధ్వజమెత్తారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే 531 గ్రామాలకు మంచినీరు అందించిందని స్పష్టం చేశారు. వచ్చే మూడేళ్లలో నల్గొండ జిల్లాలోని పెండింగ్లో ఉన్న అన్ని ప్రాజెక్టులను పూర్తి చేస్తామని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాలలో ముందుకు పోతుందని పేర్కొన్నారు. గ్రామాలలో ఉనికి కోల్పోతామని బిఆర్ఎస్ పార్టీ నాయకులు బీసీ కులగణను అడ్డుకోవాలని ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. అందరికి సమన్యాయం జరగాలని రాహుల్ గాంధీ ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్రలో బీసీ కులగణనను చేపట్టడం జరిగిందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డిపై బిజెపి ఫ్లోర్‌లీడర్



మహేశ్వర్ రెడ్డి పిచ్చి పట్టినట్లుగా మాట్లాడుతున్నాడని విమర్శించారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసిన రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 10 సంవత్సరాల పాలు అధికారంలో ఉండటం ఖాయమన్నారు. బీసీ కుల గణన, సమగ్ర కుటుంబ సర్వేలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. డిసిస అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ దేశంలో అందరికి సమన్యాయం జరగాలని రాహుల్ గాంధీ కుల గణన జరగాలని నిర్ణయం తీసుకున్నాడని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాపాలన కొనసాగుతుందని అన్నారు. బిసి కులగణ, సమగ్ర కుటుంబ సర్వేలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ కుటుంబ సర్వే జరుగుతున్న సందర్భంలో బీఆర్ఎస్ పార్టీ నేతలుఎన్నో అడ్డంకులు సృష్టించడానికి ప్రయతత్నిస్తున్నారని విమర్శించారు. దీన్ని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. ఈ సర్వేతో ప్రజల ఆర్థిక స్థితిగతులను తెలుసుకొని ప్రభుత్వం వారికి కావలసిన పథకాలను అందజేస్తుందని అన్నారు. దీనిపై ప్రతిపక్షాలు చేస్తున్న అపోహలను తొలగించాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందన్నారు. గత ప్రభుత్వం 7 లక్షల కోట్ల అప్పుల భారాన్ని రాష్ట్ర ప్రజలపై మోపిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తుందని అన్నారు. దీనిని జీర్ణించుకోలేక బీఆర్ఎస్ పార్టీ నేతలు పార్టీ సోషన్ మీడియా ద్వారా విషం చిమ్ముతున్నారని ధ్వజమెత్తారు. సమగ్ర కుటుంబ సర్వేతో తెలంగాణ రాష్ట్రం దేశానికి రోల్ మోడల్‌గా నిలవబోతుందని పేర్కొన్నారు. సమగ్ర కుటుంబ సర్వే బిసి కుల గణనలో పార్టీ శ్రేణులంతా భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు. మిర్యాలగూడ శాసన సభ్యుడు భత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బీసీ కులగణన, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ద్వారా మన తెలంగాణ రాష్ట్రం దేశానికి దిక్సూచిగా మారబోతుందని అన్నారు. రాజ్యాంగం అమలులోకి వచ్చిన 75 సంవత్సరాలు దాటిన జనాభాలో, బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో చాలా మార్పులు వచ్చిన చట్టాల మార్పులు రాలేదని అన్నారు. ఈ సర్వే ద్వారా సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన బడుగు బలహీన వర్గాల వారికి తగిన న్యాయం జరుగుతుందని అన్నారు. నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పదేళ్ల బిఆర్ఎస్ పార్టీ అరాచక పాలనను పాతి పెట్టారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అన్ని వర్గాల శ్రేణులు ఎంతో కృషి





చేశారని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా కులగణన కార్యక్రమాన్ని రాష్ట్రంలో చేపట్టాడని అన్నారు. ఈ మహోన్నత కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులంతా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ఎంత ఉత్సాహంతో పని చేశారో అదే ఉత్సాహంతో సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. కుల గణన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా ప్రకారం వారికి తగిన సీట్ల కేటాయింపు జరుగుతుందని పేర్కొన్నారు. పార్టీ కోసం పనిచేసిన నాయకులను, కార్యకర్తలను కాపాడుకుంటామని స్పష్టం చేశారు. నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుటుంబ సర్వేలో మనమంతా భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాసరెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ బొల్ల వెంకట్ రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య, నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, వంగూరి లక్ష్మయ్య, సిరాజ్ ఖాన్, మహబూబ్‌అలీ, హరీఫ్, ఇంతియాజ్ హుస్సేన్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బోడ స్వామి, కత్తుల కోటి, పలువురు మున్సిపల్ చైర్మన్లు, మార్కెట్ కమిటి చైర్మన్‌లు, మండల కాంగ్రెస్ పార్టీ, బ్లాక్ కాంగ్రెస్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, యువజన కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులంతా పాల్గొన్నారు.

## ఏఐటీయుసి శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

**చౌటుప్పల్, నవంబర్ 2 ప్రభాతవార్త** చౌటుప్పల్ మున్సిపాలిటీలోని జయశ్రీ గార్డెన్స్‌లో ఈ నెల 12న నిర్వహించే ఏఐటీయుసి జిల్లా స్థాయి శిక్షణా తరగతులను జయప్రదం చేయానలి ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.ఇబ్రహీం పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో జరిగిన ఏఐటీయుసి ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31న ముంబై మహా నగరంలో ఆవిర్భవించిన నాటి నుంచి నేటి వరకు కార్మికుల సంక్షేమానికి పెద్దపీఠ వేస్తూ అనేక ఉద్యమాలను నిర్వహించిందన్నారు. కార్మికుల ఉద్యమాల ఫలితంగా సాధించుకున్న చట్టాలను నేడు బిజెపి సర్కార్ హరించి వేస్తుందన్నారు. వాటిని కాపాడుకునేందుకు సంఘటితం కావాల్సిన సమయం ఎంతైనా ఉందన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి, ఏఐటీయుసి జిల్లా ఉపాధ్యక్షులు పిల్లి శంకర్, గనబోయిన వెంకటేశం, సివిల్ సప్లై హమాలీ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు పాపగళ్ల శంకరయ్య, టంగుటూరి రాములు, ఎర్ర యాదయ్య, ఆరుట్ల నరేష్, బి.సత్తయ్య, శ్రీశైలం, యాదయ్య తదితరులున్నారు.



## శ్లోక పాఠశాలలో అండర్-19 కబడ్డీ పోటీలు



**హాలియా, నవంబరు 02, ప్రభాతవార్తః** శ్లోక పాఠశాలలో అండర్- 19 ఉమ్మడి నల్లగొండ (సూర్యాపేట భువనగిరి నల్లగొండ) బాలబాలికల కబడ్డీ పోటీలు నిర్వహించారు. శనివారం హాలియా మున్సిపాలిటీ అనుముల మండలం శ్లోక పాఠశాలలో 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు అర్గనైజింగ్ సెక్రటరీ ఇందిరా తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా శ్లోక గ్రూప్స్ అఫ్ చైర్మన్ కుకుడాల అంజనేయులు, అర 2పల్లి సీఐ మోమిన్‌పెట్, నల్లగొండ జిల్లా సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు. అండర్ -19 కబడ్డీ సెలక్షన్లు శ్లోక స్కూల్‌లో నిర్వహించడంతో ఎంతో మంది క్రీడాకారులు వారి ప్రతిభను వెలికితీయడానికి నిర్వహిస్తున్న సెలక్షన్స్‌కి తమవంతు సహాయం చేస్తానన్నారు. ఎప్పుడైనా క్రీడాకారుల గురించి తమ దృష్టికి తీసుకొస్తే వారి అవసరాలను అర్థం చేసుకొని వారి ప్రతిభకు ప్రోత్సహిస్తానని అంజనేయులు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు మన జిల్లాని మొదటి స్థానంలో వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల ఫిజికల్ డైరెక్టర్లు, పీఈటీలు పాల్గొన్నారు.

## పేద కుటుంబాలను ఆదుకోవడమే పెద్ది ఫౌండేషన్ లక్ష్యం

ఫౌండేషన్ వ్యవస్థాపకులు పెద్ది బాలనర్సింహగౌడ్

**కట్టంగూర్,నవంబర్ 2,ప్రభాతవార్త** నిరుపేద కుటుంబాలను ఆదుకోవడమే లక్ష్యంగా పెద్ది ఫౌండేషన్ పనిచేస్తుందని పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు, మండల బిఆర్ఎస్ నాయకులు పెద్ది బాలనర్సింహగౌడ్ పేర్కొన్నారు. శనివారం మండలకేంద్రంలో ఇటీవల మృతిచెందిన కొంపెల్లి వెంకటమ్మ కుటుంబానికి పెద్ది ఫౌండేషన్ తరపున ఆమె కుమారుడు కొంపెల్లి విజయ్‌గౌడ్‌కు రూ.పదివేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈసందర్భంగా పెద్ది బాలనర్సింహగౌడ్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలే లక్ష్యంగా పెద్ది ఫౌండేషన్ పనిచేస్తుందన్నారు. అదేవిధంగా గౌడ సంఘం మాజీ అధ్యక్షులు, బిఆర్ఎస్ పట్టణశాఖ అధ్యక్షులు చౌగోని జనార్ధన్‌గౌడ్‌కు రూ.ఐదువేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహగౌడ్, బిఆర్ఎస్ నాయకులు కల్లెం నాగేశ్వర్, యర్కల మల్లేష్‌గౌడ్, పోగుల సాయికుమార్, అంతటి సతీష్, పెద్ది మహేష్,సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# డైట్ చార్జీల పెంపుపై విద్యార్థుల హర్షం



### సీఎం రేవంత్ చిత్రపటానికి క్షీరాభిషేకం

**కట్టంగూర్,నవంబర్ 2,ప్రభాతవార్త** ప్రభుత్వ సంక్షేమ వసతిగృహాల్లోని విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం అందించే డైట్ చార్జీల పెంపుపై సంక్షేమ వసతిగృహాల విద్యార్థిని,విద్యార్థులు, తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని చిన్నపురిలోగల మహాత్మాజ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల పాఠశాల చందుపట్ల విద్యార్థినులు శనివారం డైట్ చార్జీ పెంపుపై ఎంతో సంతోషం వ్యక్తం చేస్తూ సిఎం చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. కాగా గత కొన్ని సంవత్సరాలుగా పెరుగని డైట్ చార్జీలు ఈవిద్యా సంవత్సరం నవంబర్ 2024 నుండి 5వ తరగతి నుండి 7వ తరగతి వరకు 950గా ఉన్న డైట్ చార్జీని రూ.1330కి అదేవిధంగా 8వ తరగతి నుండి 10వతరగతి వరకు రూ.1100నుంచి 1540కి పెంచినందుకు విద్యార్థినులంతా హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఈడైట్చార్జీల పెరుగుదల విద్యార్థినుల శ్రేయస్సును మరింత బలోపేతం చేస్తుందని, వారు మరింత ఆరోగ్యవంతంగా,ఆత్మవిశ్వాసంతో ఉండేందుకు దోహద పడుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని,విద్యార్థులు, ఉపాధ్యాయులు తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డికి,డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్కకు, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో చందుపట్ల పాఠశాల ప్రిన్సిపాల్ పనస మాధవి,అసిస్టెంట్ ప్రిన్సిపల్ దొంత లక్ష్మి,డిప్యూటీ వార్డెన్ సోమ సుజాత, స్టాఫ్ నర్స్ కొండ్ర శిరీషలతోపాటు ఉపాధ్యాయ బృందం, విద్యార్థినులు ఉన్నారు.

# సిపిఐ శతవార్షికోత్సవాలను జయప్రదం చేయాలి

### ఈనెల 7 నుంచి సిపిఐ సభ్యత్వం నమోదు

### సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి




**నల్గొండ, నవంబర్ 02, ప్రభాతవార్త :** సామ్రాజ్యవాదం, భూస్వాములు పెట్టుబడుదారులకు వ్యతిరేకంగా అసమానత్యాగాలు చేసిన సిపిఐ వంద సంవత్స రాలు పూర్తి అవుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని నిర్వహించే శతవార్షికోత్స వాలలో కార్మికులు, రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. సిపిఐ నల్లగొండ జిల్లా సమితి కౌన్సిల్ సమావేశం స్థానిక మగ్దూమ్ భవన్‌లో జరిగింది. సమావేశానికి పల్లా వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దేశ స్వతంత్ర ఉద్యమంలో పాల్గొని రాజకీయ, ఆర్థిక సామాజిక రంగాలో సిపిఐ తమ పాత్ర పోషించదాన్నారు. దున్నేవానికి భూమి, గీసే వానికి చెట్టు అని నినాదంతో దేశవ్యాప్తంగా భూ అక్రమ ఉద్యమాలకు సిపిఐ నాయత్వం వహించిందన్నారు. తాత్కాలికంగా కమ్యూనిస్టు ఉద్యమానికి ఎదురుదెబ్బలు తగిలిన పెట్టుబడి దారి విధానాలకు పాలకులు అవలంబించే ప్రజా వ్యతిరేక విధానాలపై ఎర్రజెండాతోపేద ప్రజలను చైతన్యం చేసి సిపిఐ నిరతరం ప్రజా పోరాట నిర్వహింస్తుందన్నారు. ప్రజల పక్షాన నిలబడి నిజంగా పోరాటం చేసేది కమ్యూనిస్టులే నని గుర్తు చేశారు. ఇంతటి సుదీర్ఘ పోరాట చరిత్ర కలిగిన సిపిఐ వంద ఏండ్లలో అడుగుపెడుతున్న సందర్భంగా నవంబర్ 7 నుండి సిపిఐ సభ్యత్వం నమోదు కార్యక్రమం చేపడుతుందని తెలిపారు. సిపిఐ సభ్యత్వం నమోదు కార్యక్రమం చేపడుతుందని తెలిపారు. సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ ఆరుగాలాలు కష్టపడి పంటలు పండించిన రైతులకు తమ పంటను అమ్ముకోవడానికి అనేక కష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో సిపిఐ పత్తి కొనుగోలు కేంద్రాలను హడావుడిగా ఏర్పాటు చేసినప్పటికీ ఏ ఒక్క కొనుగోలు కేంద్రాల్లో కాంట పెట్టి పత్తి కొనుగోలు చేసిన దాఖలాలు లేవని పేర్కొన్నారు. తేమ శాతం పేరుతో రైతులను ఇబ్బందులు గురి చేస్తే మధ్య దళారులు వాటిని ఆసరా చేసుకొని తక్కువ ధరకు పత్తిని కొనుగోలు చేసి మోసం చేస్తున్నారని ఆరో పించారు. అదేవిధంగా వరి రైతులకష్టాలు వర్ణనాతీకంగా మారిం దన్నారు. అకాల వర్షాలతో తడిసిన ధాన్యంతో రైతులు కొనుగోలుకేంద్రాల్లో అవస్తలు పుడుతున్నారని వెంటనే ప్రభుత్వం స్పందించి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరారు. సమావేశానికి సిపిఐ నాయకులు ఉజ్జిని యాదగిరిరావు అధ్యక్షత వహించగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి, సహాయ కార్యదర్శులు పల్లా దేవేందర్ రెడ్డి, లోడంగి శ్రవన్ కుమార్, కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి, ఆర్ అంజయ్య చారి, బి. వెంకట్ రమణ, బొల్గురి నర్సింహా, గురిజ రామచంద్రం, టి. వెంకటేశ్వర్లు, బొడ్డుపల్లి రామలింగయ్య తదితరులు ఉన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి


*చౌటుప్పల్, నవంబర్ 2 ప్రభాతవార్త*

గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న పారిశుద్య ఇతర కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలగుడు సుధాకర్ డిమాండ్ చేశారు. సిఐటియు మండల జనరల్ బాడీ సమావేశం మాండ్ర శ్రీను అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరాలు మారినా తలరాత మారలేదని, ఎన్ని ప్రభుత్వాలు మారినా కనీసం వేతనం అమలుకు నోచుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.పాషా, భిక్షం, ఆదిమూలం నందీశ్వర్, బత్తుల దాసు, గుడ్డేటి పాపయ్య, మహిళా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## సర్వేల్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

*సంస్థాన్‌నారాయణపురం, నవంబర్ 2 ప్రభాతవార్త*



రైతులు పండించిన పంటలను ప్రభుత్వం కొనుగోలు చేసి మద్దతు ధర అందించాలన్న లక్ష్యంతో ముందుకు సాగడం జరుగుతుందని డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సర్వేల్ గ్రామంలో శనివారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో గ్జుజ సింగిల్‌విండో చైర్మన్, పాలకవర్గ సభ్యులు, ఎఓ పావని, ఎఇఓలు తదితరులున్నారు.




## మృతుని కుటుంబానికి పరామర్శ

*మర్రిగూడ,2నవంబర్,ప్రభాతవార్త:*



మండలంలోని మేటి చందాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పందిరి యాదగిరి తండ్రి నర సింహ అనారోగ్యంతో శనివారం మరణించారు. విషయం తెలుసు కున్న మాజి ఎంపిటిసి ఊరిపక్క సరిత నగేష్ నరసింహా మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి ,కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.నరసింహా ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.

## సర్పంచుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

### ...చెరుకు లింగం గౌడ్



**మర్రిగూడ,2నవంబర్,ప్రభాతవార్త:** 2019నుండి 2024 వరకు గ్రామాలలో డంపింగ్‌యార్డు, చెత్త సేకరణ ట్రాక్టర్‌ల కొనుగోలు, రైతు వేదికలు, పల్లె ప్రకృతి వనాలు తదితర అభివృద్ధి పనులను అప్పుచేసి ,వడ్డీలకు తెచ్చి చేపట్టినా పదవీకాలం ముగిసి 11 నెలలు గడుస్తున్నా అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులను చెల్లించకపోవడంతో మాజి సర్పంచ్‌లు ఇబ్బందులకు గురిఅవుతున్నారని బిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్ అన్నారు..సర్పంచ్‌ల పెండింగ్ బల్లులు అందక చాలా మంది సర్పంచ్‌లు అప్పులు కట్టలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ప్రభుత్వం వెంటనే పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని కోరారు. బిల్లులు విడుదల చేయాలని,ఆతరువాతే గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని కోరారు.దీనిపై ఈ నెల 14న చేపట్టిన చలో హైద్రాబాద్ కార్యక్రమానికి రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం తరుపున మాజి సర్పంచులు 5వేల మందితో నిరసన తెలియజేయనున్నట్లు లింగంగౌడ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్ కార్యవర్గ ఎన్నిక

*చండూరు,2నవంబర్,ప్రభాతవార్త:*

తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్ యూనిట్ చండూరు కార్యవర్గ ఎన్నికలు శనివారం చండూరు వ్యవసాయ మార్కెటత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో అధ్యక్షులు నాగిళ్ల మురళి,కార్యదర్శి జె.శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.టి ఎన్జీవో చండూరు యూనిట్ నూతన అధ్యక్షులుగా జి.లింగయ్య,కార్యదర్శిగా కంచర్ల నిఖిల్‌కుమార్, కోశాధికారిగా శ్రీకాంత్,ఉపాధ్యక్షులుగా ఎం.గోపాల్‌రెడ్డి, పి.ప్రభువర్ధన్‌రెడ్డి, జి.శ్రీనుకుమార్,ఎం.పద్మ,సంయుక్త కార్యదర్శులుగా ఇ.సాయి భరధ్వాజ్,కె.సరిత,బి.ధర్మేంద్ర ,బి.శోభారాణి, ఈసి మెంబర్లుగా నాగార్జున, శ్రీలేఖ ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ రాష్ట్ర బాధ్యులు వంగూరి విజయకృష్ణ,జిల్లా కోశాధికారి ఎం.జయరావు, అసోసియేట్ అధ్యక్షులు డిఐ రాజు,ఉపాధ్యక్షులు కె.దశరథ, అలీమ్, సత్యనారాయణ, కొండమల్లేపల్లి యూనిట్ అధ్యక్షులు మనోజ్, ప్రధీప్,నల్లగొండ యూనిట్ అధ్యక్షులు లక్ష్మయ్య, కోశాధికారి దుర్గయ్య, చండూరు యూనిట్ మాజి అధ్యక్షులు పి.వెంకట్‌రెడ్డి, మాజి కార్యదర్శి ఎం.సతీష్, ఏఈవోల సంఘం జిల్లా కార్యదర్శి ఎం.నరసింహ, పంచాయతీ సెక్రటరీ జిల్లా బాధ్యులు కోటయ్య,తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల సేకరణలో జాప్యంతో రైతులకు తీవ్ర నష్టం : సిపిఎం

*చిట్యాల రూరల్, నవంబర్ 2, ప్రభాతవార్త:*

చిట్యాల మండలంలోని వెలిమినేడు, చిన్నకాపర్తి గ్రామాల్లో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వడ్ల సేకరణలో జాప్యాన్ని నిరసిస్తూ శనివారం వెలిమినేడు గ్రామంలోని పిఎసిఎస్ కార్యాలయం ఎదుట సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు మల్లం మహేష్, చిట్యాల మండల రూరల్ కార్యదర్శి అరూరి శ్రీనులు పాల్గొని మాట్లాడారు. పిఎసిఎస్ ఆధ్వర్యంలో గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన పిఎసిఎస్ పాలకవర్గ సభ్యులు, అధికారులు ఆయా కేంద్రాలలో వడ్ల కొనుగోలు నిర్వహణ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి రోజుల తరబడి కొనుగోళ్ళు చేయకపోవడంతో రైతులకు తీరని నష్టం జరిగిందన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షానికి నీటిలో ధాన్యం కొట్టుకుపోయిన రైతుకు వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని తడిచిన ధాన్యంను కొనుగోలు చేసి మద్దతు ధరను ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నకాపర్తి,




వెలిమినేడు సిపిఎం కార్యదర్శి కోనేటి రాములు, పంది నరేష్, రైతు సంఘం మండల ఉపాధ్యక్షులు రూపని ఇద్దయ్య, నాయకులు నాతి వెంకటరామయ్య, సుర్కంటి మోహన్‌రెడ్డి, దేశబోయిన నర్సింహ్మా, అరూరి శంభయ్య, ఆడెపు రమేష్, పాపిరెడ్డి, బొడ్డు నర్సింహ్మా, రుద్రారపు భిక్షం, వీరమల్ల చంద్రయ్య, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టులో ఈతకు వెళ్ళి వ్యక్తి గల్లంతు

*నార్కట్‌పల్లి, నవంబర్ 2 ప్రభాతవార్త*

నార్కట్‌పల్లి మండలం బ్రాహ్మణ వెల్లెంల ఉదయ సముద్రం ప్రాజెక్టులో వ్యక్తి గల్లంతైన సంఘటన స్థానికంగా కలకలం రేపింది. శనివారం చోటు చేసుకున్న సంఘటన గురించి స్థానిక పోలీసులు అందించిన వివరాల ప్రకారం అప్పాజిపేట గ్రామానికి చెందిన గండాల శంకరయ్య నేరడలోని తన వియ్యంకుల ఇంటికి దీపావళికి వచ్చి వేడుకల అనంతరం కుటుంబ సభ్యులం తా కలిసి బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టుకు విహార యాత్రకు వచ్చారు. శంకరయ్య ప్రాజెక్టు నీళ్ళలో ఈత కొట్టడానికి ప్రయత్నిస్తుండగా ప్రమాదవశాత్తు ఊపిరి ఆడక నీట మునిగి మృతి చెందాడు. వెంటనే అప్రమత్తమయిన అగ్నిమాపక సిబ్బంది, పోలీసు సిబ్బంది మృతదేహాన్ని గాలించడానికి ప్రయత్నాలు చేశారు. నార్కట్‌పల్లి సిఐ నాగరాజు నేతృత్వంలో పోలీసు సిబ్బంది ఆలింపు చర్యలు రాత్రి 8 గంటల వరకు





చేపట్టినప్పటికీ చీకటి పడడంతో గాలింపు కొనసాగించలేక పోయారు. ఆదివారం ఉదయాన్ని మళ్ళీ గాలింపు చర్యలు చేపడతామని తెలిపారు. పోలీసు సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ రమేష్, తదితరులు పాల్గొన్నారు. బాధితుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సిఐ తెలిపారు. ఇదిలా ఉండగా ప్రాజెక్టులో నీటి ఉధృతి తీవ్రంగా ఉన్నందున ఇక్కడికి వచ్చే వారు జాగ్రత్తగా ఉండాలని సిఐ తెలిపారు.

# తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి



*నార్కట్‌పల్లి, నవంబర్ 2 ప్రభాతవార్త*

ఆరుగాలం కష్టించి పడించిన ధాన్యం కొనుగోలు కేంద్రానికి తరలించినా అక్కడ కొనుగోళ్ళు చేయక వర్షాల కారణంగా తడిసి రైతుకు తీరని కన్నీరు మిగిల్చిందని సిపిఐ(ఎం) నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలో వర్షాలకు తడిసి మొలకెత్తిన ధాన్యాన్ని ఆ పార్టీ మండల కార్యదర్శి చెరుకు పెద్దులు ఇతర నాయకులతో కలిసి పరిశీలించి మాట్లాడారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించిన ధాన్యాన్ని కొనుగోలు చేయకపోగా కనీసం ధాన్యం కొనుగోలు కేంద్రంలో కనీస వసతులు కల్పించకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. దాదాపు 11 వేల క్వింటాళ్ళ ధాన్యం వస్తే కేవలం 550 కింటాలు మాత్రమే కొనుగోలు జరిగిందని మిగతా ధాన్యం అంతా కేంద్రాలలో నిల్వ ఉందని అన్నారు. మరింతగా ధాన్యం మార్కెట్లకు వచ్చే అవకాశం ఉన్నందున ఎప్పుడు వర్షం వస్తుందో అని భయాందోళణలకు గురవుతున్న రైతులకు భరోసా కల్పిస్తూ వెంటనే అధికారులు స్పందించి తేమ శాతాన్ని చూడకుండా కింవటాకు రూ.30000/- ఇచ్చి తడిసిన ధాన్యాన్ని కొనడంతో పాటు కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటి సభ్యులు చింతపల్లి మయ్యన్న, దండు రవి, శాఖ కార్యదర్శి దండు నాగరాజు, ప్రజానాట్యమండలి మండల కార్యదర్శి దండు శంకర్, బొల్లెద్దు సైదులు, దండు శంకరయ్య, దండు శ్రీను, రైతులు పాల్గొన్నారు.

# సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతములు


**నార్కట్‌పల్లి, నవంబర్ 2 ప్రభాతవార్త**



పవిత్ర కార్తీక మాసం సందర్భంగా మండలంలోని చిన్నతుమ్మలగూడెం శివారులో కొలువై ఉన్న శ్రీశ్రీ అనంత స్వర్ణగిరి శ్రీ పట్టాభిరామచంద్రస్వామి దేవాలయంలో శనివారం కార్తీక మాస పూజాకార్యక్రమాల సందర్భంగా తొలి శనివారంను పురస్కరించుకుని సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతములను భక్తిశ్రద్ధలతో ఆచరించారు. ఆలయ వ్యవస్థాపకులు ఉంద్ర లింగారెడ్డి భాగ్యమ్మ, అర్చకులు ఉత్తరపల్లి నరసింహాచార్యులు, సహాయ అర్చకులు గట్టోజు విక్రమ్ శర్మ , మునోజు నవీన్ శర్మ, కొత్తపేట నరసింహాచార్యుల ఆధ్వర్యంలో వ్రతములను నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో స్వామి వారి పూజాది కార్యక్రమాలలో పాల్గొని స్వామి వారిని పరిపరివిధాలుగా పూజించారు. కార్యక్రమంలో గ్రామ వాస్తవ్యులు ఆవుల సత్యనారాయణ కవిత, భూదాన్ పోచంపల్లి , మాంద్ర తదితర గ్రామాల భక్తులు పొన్న రామలింగస్వామి సునిత, చెరుకుపల్లి రాము రాధ, పున్న శ్రీనివాస్ రాజేశ్వరి, ఇంజమూరి ఆంజనేయులు ఇంది రమ్మ, యాట వెంకన్న రాణమ్మ, ప్రజ్ఞాపురం సత్తయ్య సైదమ్మ దంపతులు, భక్తులు ముశం శ్రీరంగం, వనం నాగార్జున, పోశం లింగస్వామి, మల్లయ్య, మల్లెబోయిన రామలింగం, జ్యోతి, ముక్కాముల రాజశేఖర్ రిజిత, ఆవుల రాములు తదితర భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సంస్థాన్‌నారాయణపురం పంచాయతీ రికార్డులపై సమగ్ర విచారణ చేపట్టాలి

*సంస్థాన్‌నారాయణపురం, నవంబర్ 2 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురం గ్రామ పంచాయతీలో మాయమైన రికార్డులపై పూర్తి స్థాయి విచారణ చేయించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన సూరపల్లి శివాజీ, యాదయ్య, ఉప్పరగోని నరేష్‌లు శనివారం చౌటుప్పల్ ఆర్డిఓ శేఖర్‌రెడ్డికి విన్నవించారు. గత కొద్ది రోజుల నుంచి గ్రామ పంచాయతీకి చెందిన రివిజన్ రికార్డుకు సంబంధించిన సమాచారం కోరగా తమకు ఎలాంటి రికార్డులు అప్పగింజలేదని ప్రస్తుతం ఉన్న పంచాయతీ కార్యదర్శి దాటవేసే దోరణిలో సమాచారం ఇచ్చారని, డిపిఓ ద్వారా పూర్తి స్థియి విచారణ చేయించి తమకు సమాచారం అందించాలని కోరారు.




# తడిసిన ధాన్యంను వెంటనే కొనుగోలు చేయాలి

*చిట్యాల రూరల్, నవంబర్ 2, ప్రభాతవార్త:*



చిట్యాల మండలంలోని ఆరెగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంను రైతు సంఘం చిట్యాల మండల అధ్యక్షులు లడే రాములు శనివారం ఆ సంఘం నాయకులతో కలిసి పరిశీలించారు. రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐకెపి కేంద్రం ప్రారంభించి రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు ధాన్యం కొనుగోలు చేయకపోవడం ఏంటని ప్రశ్నించారు. వర్షాలకు ధాన్యం తడిసి మెలకెత్తి, రైతులందరూ దిక్కుతోచని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామశాఖ కార్యదర్శి మోటె తిరుమలయ్య, లడే శ్రీను, పేర్వాల రాములు, రైతు సంఘం నాయకులు మురాల అంజయ్య, దొడ్డి మహేష్, సురేష్, మీనయ్య, శంకరయ్య, శేఖర్, మల్లయ్య, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై కారు దగ్ధం

*చిట్యాల రూరల్, నవంబర్ 2, ప్రభాతవార్త:*



చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామ శివారులో జాతీయ రహదారిపై ప్రయాణిస్తున్న ఓ కారు ప్రమాదవశాత్తు దగ్ధమైన ఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం నల్లగొండ నుండి హైదరాబాద్ వైపుకు వెళుతున్న కారు మార్గ మధ్యలో మండలంలోని గుండ్రాంపల్లి గ్రామశివారుకు రాగానే ప్రమాదవశాత్తు కారులో మంటలు వ్యాపించాయి. దీంతో డ్రైవింగ్ చేస్తున్న వ్యక్తి అప్రమత్తమైన కారులోంచి బయటికి రావటంతో ప్రాణపాయం తప్పింది. గ్రామస్తులు అగ్నిమాపక శకటానికి సమాచారం అందించగా అగ్నిమాపక సిబ్బంది వచ్చేలోపే కారు మంటల్లో పూర్తిగా దగ్ధమైంది. కారులోని వ్యక్తి వివరాలు తెలియరాలేదు. ఈ ఘటనపై ఎలాంటి ఫిర్యాదు రాలేదని చిట్యాల పోలీసులు శనివారం తెలిపారు.

# నేస్తం సేవలు ప్రశంసనీయం



**నార్కట్‌పల్లి, నవంబర్ 2 ప్రభాతవార్త** ఆపదలో ఉన్న వారికి నేస్తం స్వచ్ఛంద సేవా సంస్థ అందించే సేవలు ప్రశంస నీయమని చంచల్ గూడ జైల్ సూపరింటెండెంట్ నవాబ్ శివకుమార్ అన్నారు. శనివారం నేస్తం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డా॥టిజి.లింగం , నేస్తం మహిళా ప్రెసిడెంట్ సెల్ఫ్ డిఫెన్స్ ట్రైనర్ లక్ష్మీ సామ్రాజ్యం ఆయనను తన క్యాబిన్‌లో మర్యాద పూర్వకంగా కలుసుకుని నేస్తం కరపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో నేస్తం తమిళనాడు ఇంచార్జ్ గండి సుజన్ తదితరులు పాల్గొన్నారు.

# ఒకే ఎన్నిక అంటున్న బీజేపీ ఒకే కులానికి ఒప్పుకుంటారా?

### రాజ్యాంగాన్ని మార్చే మోదీ ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టండి
### అంబ్కేర్ అభయహస్తం అమలు చేయాలి
### కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. స్కైలాబ్ బాబు



**నల్గొండ, నవంబర్ 02, ప్రభాతవార్త :** దేశంలో నేడు బిజెపి ప్రభుత్వం వనేషన్ వన్ ఎలక్షన్ పేరుతో దేశ ప్రజలను నిరంకుశ పాలన వైపు తీసుకెళ్తుందని, దేశ ప్రజల సమైక్యతకు కావలసింది వన్ క్యాస్ట్ వన్ నేషన్ అని భారత రాజ్యాంగానికి మతోన్మాద శక్తుల నుంచి ప్రమాదం పొంచి ఉందని రాజ్యంగ రక్షణకు యువతరం నడుం బిగించాలని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమురయ్య భవన్‌లో కెవిపిఎస్ జిల్లా స్థాయి సమావేశం సంఘం జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్య అతిథి పాల్గొన్న కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. స్కైలాబు బాబు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 110 దేశాల రాజ్యాంగాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి విభిన్న వైవిధ్యాలు కలిగిన దేశంలో దేశ ప్రజలందరిని ఒకే తాటిపైన నిలబెట్టడానికి, కులం మతం భాషా ప్రాంతం అతీతంగా ప్రజలందరికి సమాన హక్కులు ఉండే విధంగా భారత రాజ్యాంగాన్ని రూపొందించారని చెప్పారు. ప్రాచీన మనువాద సంస్కృతి సైదాంతిక భూమిక కలిగి ఉన్న ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లోని బిజెపి భారత రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి అంబేద్కర్ ఆలోచనలను తుద ముట్టించటానికి కుట్రలు కుతంత్రాలు చేస్తుందని విమర్శించారు. రాజ్యంగ రక్షణ కోసం సామాజిక శక్తులు సమైక్యం కావాలన్నారు. చట్టం ముందు అందరూ సమానులేనని భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 14 పేర్కొంటుందని చెప్పారు. భారత రాజ్యాంగం భారతీయులందరికీ అర్థమయ్యే రోజు రావాలన్నారు. కేవలం న్యాయ శాస్త్ర విద్యార్థులు న్యాయవాదులకు మాత్రమే రాజ్యాంగం అర్థం కావడం ద్వారా దేశ ప్రజలందరూ మత చాందస మూఢ విశ్వాసాల మాటున ఉన్నారని చెప్పారు. మత రాజ్యాలన్నీ చీకటి రాజ్యాలు అయితే భారత రాజ్యాంగం సర్వసత్తాక గణతంత్ర సామ్యవాద సోషలిస్టు భావాలను సంతరించుకుందన్నారు. నూతన జాతీయ విద్యావిధానాన్ని తీసుకొస్తున్న ఆర్ ఎస్ఎస్ బిజెపి అట్టడుగు వర్గాల హక్కులను కాలరాస్తుందన్నారు. ప్రశ్నిస్తే నేరంగా భావిస్తున్న రోజులని ప్రశ్నించిన మేధావులైన దబోల్కర్ ఫన్సారే కల్బుర్గి గౌరీ లంకేష్ ఇటీవల ప్రొఫెసర్ జిఎన్ సాయిబాబా మరణానికి కూడా బిజేపీ ప్రభుత్వం హత్యగాంవించిందన్నారు. మతాన్ని దేవుని రాజకీయాలతో మిలితం చేస్తూ మత విద్వేషాలను రెచ్చగొట్టడం ద్వారా బిజెపి ఎంఐఎం వంటి మతోన్మాద పార్టీలు పబ్బం గడుపు కుంటున్నాయని తద్వారా ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్నాయని విమర్శించారు. దేశ సమైక్యత సమగ్రతల కోసం లౌకిక విలువల కోసం నేటి యువతరం కట్టుబడి ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. రాజ్యాంగం మౌలిక పునాదులుగా ఉన్న ప్రజా స్వామ్యం ఫెడరలిజం సామాజిక న్యాయం లౌకికత్వం నాలుగు మూల స్తంబాలను కాపాడు కోవాలన్నారు. ప్రస్తుత దేశానికి మతోన్మాద గండం పొంచి ఉందని రాజ్యంగ స్థానాలలో రిజర్వేషన్లతో పాటు ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని త్వారా సామాజిక న్యాయానికి బాట వేయాలని కోరారు. ఎస్సీలలో క్రిమిలేయర్ పెట్టాలనే వాదనను ఆయన తిప్ప కొట్టారు దేశభక్తి అంటే శ్రమను గౌరవించడమే అని ఆయన పిలుపునిచ్చారు. అసమానతల సమాజాన్ని అంతం చేయడం ద్వారా రాజ్యంగ యొక్క ఔన్నత్యాన్ని పెంపొందించాలని పిలుపు నిచ్చారు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలులో విఫలమైందన్నారు. ఎస్సీలకు చేవేళ్ళ డిక్లరేషన్ ప్రకారం అంబేద్కర్ అభయ హస్తం ద్వారా ఉపాధి కల్పించాలన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఉపాధి చూపాలన్నారు. దళిత అసైన్డ్ భూములకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యాక్షులు బొట్టు శివకుమార్, దైద శ్రీను, కోడిరెక్క మల్లయ్య జిల్లా సహాయ కార్యదర్శులు పెరిక విజయ్ కుమార్, రవీంద్రకుమార్, వంటేపాక కృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు చిలుముల రామస్వామి, దండు రవి, శివలింగం, వెంకటయ్య, దోరేపల్లి మల్లయ్య, రాజు, దిండి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ సకాలంలో చెల్లించేందుకు జిల్లా రైస్ మిల్లర్లు సహకరించాలని కోరిన జిల్లా కలెక్టర్





నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త

ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ వానకాలం పండించిన ధాన్యం సేకరణ, కష్టం మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) సకాలంలో చెల్లించేందుకు జిల్లా రైస్ మిల్లర్లు సహకరించాలని కోరిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరిక మేరకు జిల్లా రైస్ మిల్లర్ల అసోషియేషన్ ఏకగ్రీవంగా అంగీకరించింది. ఇదే విషయమై శనివారం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో అలాగే కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా రైస్ మిల్లర్లతో జిల్లా కలెక్టర్, పౌరసరఫరాల అధికారులతో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం 2024-25 ధాన్యం సేకరణ, అలాగే కష్టం మిల్లింగ్ రైస్ విషయంలో పలు మార్పులు తీసుకవచ్చిందని ఇందులో భాగంగా సన్న రకానికి 500 రూపాయల బోనస్ ఇవ్వడం, మిల్లర్లకు మిల్లింగ్ చార్జీలు పెంచడం, సిఎంఆర్ కేటాయింపుకు మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ సమర్పించడం వంటివి ప్రభుత్వం నుండి వచ్చిన కొత్త నియామాలని వీటన్నిటిపై ఇది వరకే మిల్లర్లకు తెలియజేయడం జరిగిందని అందువల్ల వీటిని దృష్టిలో ఉంచుకోని మిల్లర్లు సాధ్యమైనంత వరకు 2024-25 ధాన్యం సేకరణకు సహకరించాలని, అలాగే ధాన్యం డెలివరీ చేయడంలో సిఎంఆర్‌పై సహకారం అందించాలని కోరారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ధాన్యం కేటాయించిన 10 రోజుల్లో బ్యాంకు గ్యారంటీ సమర్పించేందుకు అండర్ టేకింగ్ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఇందుకు జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు నారాయణ, మిర్యాలగూడ రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్‌లు రైస్ మిల్లర్ల తరపున మాట్లాడుతూ సిఎంఆర్ సకాలంలో చెల్లించేందుకు మిల్లర్లకు అవసరమైన వసతులు కల్పించాలని, అలాగే 10 రోజులు ఉన్న బ్యాంకు గ్యారంటీ అండర్ టేకింగ్ సమయాన్ని 15 రోజులకు పెంచాలని, పెండింగ్‌లో ఉన్న ట్రాన్స్‌ఫోర్టు బిల్లులు, మిల్లింగ్ చార్జీలు చెల్లించాలని ఇందుకు తాము ప్రభుత్వ ఆదేశాల మేరకు సిఎంఆర్ చెల్లించేందుకు సిద్దంగా ఉన్నామని తెలియజేశారు. అదేవిధంగా బియ్యం చెల్లించే శాతాన్ని తగ్గించాలని మిల్లర్లు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకరాగా వీటన్నిటిపై సమీక్షించిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మిల్లులకు ధాన్యం పంపించిన 15 రోజుల్లో మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ సమర్పించేందుకు సమ్మతించారు. ఆ విధంగా తక్షణమే అండర్ టేకింగ్‌లు ఇవ్వాలని కలెక్టర్ కోరగా రైస్ మిల్లర్లు అక్కడికక్కడే జిల్లా కలెక్టర్‌కు సమర్పించారు. అలాగే పెండింగ్‌లో ఉన్న ట్రాన్స్‌ఫోర్టు చార్జీలు, మిల్లింగ్ చార్జీలు చెల్లించేందుకు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని ఆమె తెలియజేశారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, వ్యవసాయ శాఖ జెడి శ్రవణ్, ఎల్‌డిఎం శ్రామిక్, నల్గొండ ఆర్డిఓ అశోక్‌రెడ్డి, రైస్ మిల్లర్లు తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## నల్లగొండ




# విద్యార్థులు కష్టపడి చదవకుండా ఇష్టపడి చదవాలి: చిట్టేడి ప్రభాకర్ రెడ్డి

కొండమల్లేపల్లి, నవంబర్ 2 ప్రభాతవార్త:



విద్యార్థులు కష్టపడి చదవకుండా ఇష్టపడి చదవాలని శ్రీకాంతి జూనియర్ కళాశాల అధినేత చిట్టేడి ప్రభాకర్ అన్నారు. శనివారం కళాశాలలో జరిగిన స్వాగతోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. నేటి యువత సాంకేతికతన చెడుమార్గంలో వినియోగించుకోవడం సరికాదని తెలిపారు. అనంతరం విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గుంటోజు ఆంజనేయులు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అశోక్, శిరసనగండ్ల శంకర్, అధ్యాపకులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.


# ఎమ్మెల్యే వేముల వీరేశం పరామర్శ

కట్టంగూర్,నవంబర్ 2,ప్రభాతవార్త



మండలంలోని అయిటిపాముల గ్రామానికి చెందిన ఎఆర్ ఎస్ఐ పెద్ది వెంకటేశ్వర్లుగౌడ్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటివద్ద చికిత్స పొందుతుండగా శనివారం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈసందర్భంగా వెంకటేశ్వర్లు గౌడ్ ఆరోగ్యపరిస్థితిని గురించి అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వీరేశం వెంట మాజీ జడ్పీటిసి మాద యాదగిరి, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు బచ్చుపల్లి గంగాధం రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ది యాదగిరి, అయితగోని నారాయణ, బెజవాడ సైదులు, మిట్టపల్లి శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నపురిలో ఘనంగా సకలఆత్మల పండుగ



**కట్టంగూర్,నవంబర్ 2,ప్రభాతవార్త** మండలం లోని ముత్యాలమ్మ గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని చిన్నపురి (కమ్మగూడెం) లో శనివారం సకల ఆత్మల పండుగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం నవంబర్ 2న గ్రామంలో మరణించిన వారికోసం గ్రామస్తులు ఎక్కడ వున్నా ఈ రోజు గ్రామానికి వచ్చి ఇట్టి ప్రార్ధన కార్యక్రమంలో పాల్గొనడం ఆనవాయితీ. ఈకార్య క్రమంలో ఫాదర్ గ్రేగోరి కొంక ప్రవీణ్, శాంసన్, అలెగ్జాండర్, మారయ్య, ప్రణయ్, విలియం, విజయ్, బాబు అంథోనీ,ప్రసాద్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# తరుగు పేరుతో ధాన్యంలో ఎటువంటి కోతలు పెట్టొద్దు

**-రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

భువనగిరి ప్రభాతవార్త:

ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని, రైస్ మిల్లుల వద్ద తరుగు పేరుతో ఎటువంటి కోతలు విధించడానికి వీలు లేదని, జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి హైదరాబాద్‌లోని సచివాలయం నుంచి ధాన్యం కొనుగోలుపై రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ధాన్యం కొనుగులోపై తీసుకోవాల్సిన చర్యలపై పౌరసరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డిఎస్ చౌహాన్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని, ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టఇందని అన్నారు. సన్న రకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్ రూ.500 బోనస్ ప్రకటించిందని తెలిపారు. రైతుకు ఎటువంటి నష్టం రావడానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు. ధాన్యం నాణ్యత



ప్రమాణాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని మంత్రి సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ.. జిల్లాలో ధాన్యం నిల్వకు ఎలాంటి కొరత లేదని తెలిపారు. ఐకేపీ, పిపిసి సెంటర్లకు వెళ్లి పరిశీలించడం జరిగిందని, ఎక్కడైనా సమస్య వస్తే వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. మిల్లర్ల దగ్గర నుండి ఏ సమస్య లేదని, సూచనలు ఇచ్చిన ప్రకారం మిల్లర్లకు తెలియజేయడం జరిగిందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ గంగాధర్, రెవెన్యూ జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి, సివిల్ సప్లై అధికారి వనజాత, జగదీష్ కుమార్, వ్యవసాయ అధికారి గోపాల్, మార్కెటింగ్ అధికారి సబిత, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనుల తనిఖీ

భువనగిరి రూరల్ ప్రభాతవార్త:

నేషనల్ లెవెల్ మానిటరింగ్ టీం సభ్యులు ఎస్.సృజన్, ఎస్.సుహెబ్ శనివారం భువనగిరి మండలంలోని ఎర్రబెల్లి, బొల్లేపల్లి గ్రామాలను సందర్శించి మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో జరిగిన పనుల రికార్డులను తనిఖీ చేసి, గ్రామాలలో పెన్షన్ దారులను, ఉపాధి హామీ కూలీలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మహిళా సంఘాల సభ్యుల పనితీరు, రికార్డులను తనిఖీ అనంతరం ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన పథకం క్రింద చేయబడిన రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు పలు అభివృద్ధి పనులపై సంతృప్తి వ్యక్తం చేయగా వారిని శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్.శ్రీనివాస్ ఎంపీడీ,



ఎంపిఓ దినకర్, ప్రసాద్ ఏఈ పంచాయతీరాజ్, బాలస్వామి ఏపివో, ఇనాయత్ అలి ప్లాంటేషన్ ప్రాజెక్టు మేనేజర్, పద్మారెడ్డి పంచాయతీ కార్యదర్శి బొల్లెపల్లి, హేమలత పంచాయతీ కార్యదర్శి ఎర్రబెల్లి, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఏపీఎం అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేలో నాయకులు భాగ్యస్వాములు కావాలి:

## -90 ఏండ్ల క్రితం ఇంటింటి కుటుంబ సర్వే: ఎమ్మెల్సీ

ఆలేరు ప్రభాతవార్త:



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కులగనన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేలో బూత్ స్థాయి కార్యకర్తలు భాగ్యస్వాములు కావాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫన బీర్ల ఐలయ్య, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. శనివారం స్థానిక వైఎస్ఎన్ గార్డెన్‌లో బీసీ కులగణన అవగాహన కార్యక్రమంకు డీసీసీ



అధ్యక్షులు ఆడెం సంజీవరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంకు హాజరైయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విఫ్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. సమాజంలోని వివిధ కుల సమూహాల మధ్య సంపద, అధికార పంపిణీలో అసమానతలు, అసమతుల్యతలను బహిర్గతం చేయడంలో కుల జన గణన ప్రాముఖ్యత ఉందన్నారు. బీసీ, వివిధ కులాలకు చెందిన ప్రతి కుటుంబం సామాజిక స్థితి, ఆదాయ, సంపద, విద్య, ఉపాధి, గృహనిర్మాణం, భూ యాజమాన్యం, రాజకీయ ప్రాతినిధ్యం వంటి వివిధ అంశాలను మదింపు చేయడం ఈ సమగ్ర సర్వే లక్ష్యమన్నారు. వివిధ కమ్యూనిటీల మధ్య అవకాశాల లభ్యతలో అసమానతలను ఖచ్చితంగా గుర్తించడం, సాక్ష్యాధారిత విధానం, సంక్షేమ చర్యలకు పునాదిని సృష్టించడం దీని లక్ష్యమన్నారు. ఈ సర్వేలో 85వేల మంది ఎన్యూమరేటర్లు పాల్గొంటారని, వీరు సుమారు కోటి ఇళ్లకు వెళ్లి ప్రతి వ్యక్తి గురించి వ్యక్తిగత సమాచారాన్ని సేకరిస్తారన్నారు. ప్రతి ఎన్యూమరేటర్‌కు 150 గృహాలకు ఒక సెన్సస్ ఎన్యూమరేషన్ బ్లాక్ కేటాయించారని, నవంబర్ మొదటి వారంలో ఇంటింటి సర్వేను ప్రారంభించేందుకు ఎన్యుమరేటర్లకు పూర్తిస్థాయిలో శిక్షణ ఇచ్చి క్షేత్రస్థాయిలో నియమించనున్నారని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ.. 90 ఏండ్ల క్రితం ఇంటింటి కుటుంబ సర్వే చేసారు అప్పటి నాయకులు, ఇప్పుడు ప్రతి కుటుంబం కోసం కులగణన, బీసీ ఘనన కాంగ్రెస్ పార్టీ చేస్తుందని, కులగణనపై బీజేపీ స్పష్టతనివ్వాలని, కులగణనకు బీజేపీ పార్టీకి ఓకేనా కాదా మీ అభిప్రాయం ఏంటో కిషన్ రెడ్డి చెప్పాలని, 2016లో కేసీఆర్ సమగ్ర కుటుంబ సర్వే చేపించి, కులాల లెక్కలు బయటకు రాకుండా దాచిపెట్టారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు చేస్తున్న కులగణనపై కేసీఆర్ నీ అభిప్రాయం ఎంటో స్వచ్ఛత ఇవ్వాలని, కుల గణనపై రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో గళం విప్పితే బీజేపీ మంత్రులు రాహుల్ గాంధీ నీ కులం ఏంటి అని అవహేళన చేసారు, అయినా కూడా కుల గణనపై రాహుల్ గాంధీ వెనకడుగు వేయలేదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షులు నీలం పద్మ, పట్టణ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్, గుట్ట మండల అధ్యక్షులు కానుగు బాలరాజు గౌడ్, ఆలేటి అనిల్, ముదిగొండ శ్రీకాంత్, మన్నే సంతోష్, అంగడి ఆంజనేయులు, మల్లెల శ్రీకాంత్, కాసుల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# డి-40 కాలువ ద్వారా చివరి ఆయకట్టు వరకు నీటిని విడుదల చేయాలి

మాడుగులపల్లి 02 ప్రభాతవార్త



డి-40 కాలువ ద్వారా మాడుగులపల్లి మండలంలోని పలు గ్రామాలైన సీత్యా తండా, బొమ్మకల్, గురప్పగూడెం, తోపుచర్ల, ఇందుగుల గ్రామాల రైతులకు వరద కాలువ ద్వారా నీటిని నిరంతరం విడుదల చేయాలని సిఈ అజయ్‌కుమార్‌తో కలిసి కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతిపత్రం అందజేసిన మాడుగులపల్లి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్‌రెడ్డి. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్, శ్రీనివాసరెడ్డి, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# లైసెన్స్‌లేని ఆహార తయారీ కేంద్రాల వద్ద కొనుగోలు చేయవద్దు

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



యాదగిరిగుట్టలో ఎటువంటి లైసెన్స్ పర్మిషన్ లేకుండా నడుస్తున్న పనీర్ తయారు కేంద్రంపై ఎస్‌ఓటీ దాడి, మున్నామియా అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా అతను ఫుడ్ లైసెన్స్, ట్రేడ్ లైసెన్స్ లేకుండా అపరి శుభ్ర వాతావరణంలో పెద్ద ఎత్తున పనీర్ తయారు చేసి, సికింద్రాబాద్ పికెట్‌లో ఉండే ఉదయ్ అను పనీర్ డీలర్ ద్వారా మారేడ్ పల్లి, అల్వాల్‌లో గల సంతోష్ ధాబా, ఖార్కానాలో గల శాంతి దాబా, ఇతర హోటల్‌లకు విక్రయిస్తున్నటులన విచారణలో తెలిసింది. పోలీసు వారు హోటల్ యజమానులకు లైసెన్స్ లేని తయారు కేంద్రాల వద్ద ముడి సరకు కొనకూడదని హెచ్చరించారు. అలాగే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇలాంటి లైసెన్స్ లేని అపరిశుభ్ర తయారు కేంద్రాల గురించి పోలీసులకు తెలియజేయాలని కోరారు.

# గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలి: ఎమ్మెల్యే

ఆలేరు ప్రభాతవార్త:

క్రీడలలో క్రీడాకారులు గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలో స్థానిక జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్ ఆవరణంలో ఆలేటి బాలమ్మ, మల్లయ్య, జ్ఞాపకార్థంతో ఎస్‌జిఎఫ్ ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి అండర్ 14-17బాల బాలికల కబడ్డీ క్రీడలు ఫిజికల్ డైరెక్టర్ గడసంతల మధుసూదన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంకు ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతితో ప్రధానోత్సవం చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యతోపాటు క్రీడలకు ప్రాముఖ్యత ఇవ్వాలని, క్రీడలతో మానసిక ఉల్లాసం దేహ దారుఢ్యం పెంపొందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ రమేష్ కుమార్, సీఐ కొండల్ రావు, ఫిజికల్ డైరెక్టర్ పూల నాగయ్య, గడసంతల భాస్కర్, ఎస్ఐ రజనీకర్, మదని పిలిఫ్, జోసెఫ్, మేఘరాజు తదితరులు పాల్గొన్నారు.



# నేడు బిసి గర్జన సభను భారీ సంఖ్యలో విజయవంతం చేయాలి



మిర్యాలగూడ, నవంబర్ 2 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్‌పి క్యాంపు గ్రౌండ్‌లో ఈనెల 3న అదివారం మధ్యాహ్నం ఒంటిగంటకు బిసి గర్జన సభ జరగనున్నట్లు బిసి జేఏసి నాయకులు తమ్మడబోయిన అర్జున్, కోలా సైదులుముదిరాజ్‌లు తెలిపారు. శనివారం సభ జరిగే ప్రాంగణాన్ని వారు సంఘం నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సభ ప్రాంగణంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. బిసి సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు. ఈ సమావేశానికి శాసనమండలి సభ్యులు తీన్మార్ మల్లన్న, అర్.కృష్ణయ్య, నేటి విద్యాసాగర్, రిటైర్డ్ ఐఎఎస్ చిరంజీవులు, మేకపోతుల నరేందర్‌గౌడ్ తదితరులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వుప్పాల సత్యం, సత్యనారాయణ, కస్తూరి ప్రభాకర్, గంగపుత్ర సైదులు, తిరుమలగిరి అశోక్, మారం శ్రీనివాస్, బంటు సైదులు, జయరాజు, నాగభూషణం, మహేష్‌గౌడ్, మురళియాదవ్, ఈశ్వరాచారి, వెంకటేశ్వర్లు, వీరరాజు, రాములు పాల్గొన్నారు.

## విద్యార్థి రాష్ట్ర సింహగర్జన సభను విజయవంతం చేయాలి

### -రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జీడయ్యయాదవ్



మిర్యాలగూడ, నవంబర్ 2 ప్రభాతవార్త

ఈనెల 5న హైద్రాబాద్‌లోని కాచిగూడ అభినందన గ్రాండ్ హోటల్‌లో నిర్వహించనున్న హలో బిసి చలో కాచిగూడ బిసి విద్యార్థి రాష్ట్రసింహ గర్జన సభను విజయవంతం చేయాలని బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్యయాదవ్ అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు అర్.కృష్ణయ్య గత 40ఏళ్లుగాబిసిల కోసం పోరాటం చేస్తూ బిసిలు రాజకీయంగా, అర్థికంగా, సామాజికంగా ఎదిగేందుకు ఎంతో కృషి చేశారన్నారు. నిత్యావసర సరుకులధరలకు అనుగుణంగా బిసి, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ సంక్షేమ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థుల మెస్ చార్జీలు పెంచాలని రాష్ట్ర వ్యాప్తంగాఅయన చేసిన పోరాట ఫలితమే రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల మెస్‌చార్జీలు పెంచడం సంతోషకరమన్నారు. విద్యార్థి రాష్ట్ర సింహగర్జన సభకువేలాదిగా విద్యార్థులు తరలివచ్చి సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జక్కా నాగేశ్వర్‌రావుయాదవ్, నాగరాజుగౌడ్, మధు, వెంకన్న, రాజేష్, హన్మంతరావు, శ్రీనివాస్, మల్లయ్య, సురేష్, సతీష్, నాగయ్య పాల్గొన్నారు




## అంగరంగ వైభవంగా కార్తీక మాసోత్సవాలు ఆరంభం

మేళ్లచెరువు నవంబర్ 2 ప్రభాతవార్త



స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేం చేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంక టేశ్వరస్వామి ఆలయం లో, ప్రియా నగర్‌లో వేంచేసియున్న శ్రీ విజయ గణపతి ఆలయంలో, శ్రీకోదండ రావ ాలయంలో, శ్రీవేణుగో పాలస్వామి ఆలయంలో కార్తీకమాసం తొలి రోజు శనివారం సందర్భంగా ప్రత్యేక అర్చనలు, అభిషేకములు, కార్తీక దీపోత్స వములు, అన్నప్రసాద వితరణ, దైవనామ స్మరణ భజనలు, గుడిసేవలు, విశేష పూజలు, పూ జలు సాంస్కృతిక కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో నరగిరినాధుని రంగభట్టరాచార్యులు, సుదర్శనం ప్రసాదాచా ర్యులు, మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, జోష్యుల శ్రీరామ చంద్ర మూర్తి, బొర్రా రాజగోపాలం, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవశివాచార్యుతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## బియ్యం గింజలపై ఓం నర్సింహ

మిర్యాలగూడ, నవంబర్ 2 ప్రభాతవార్త



దామరచర్ల మండలం వాడపల్లి లక్ష్మీనర్సి ంహస్వామి కళ్యాణం సందర్భంగా మిర్యాలగూడకు చెందిన గుంటూరు గేయవర్షిణి బియ్యం గింజలపై ఓం నరసింహ నామాలను లిఖించింది. సుమారు 12,116 తలంబ్రాల బియ్యంపై 12,116 బియ్యం గింజలపై 17 రోజుల పాటు ఉపావాస దీక్ష, మౌనవ్రతంతో ఈ నామాలను లిఖించింది. శుక్రవారం దేవాలయ సన్నదిలో మరో 1116 బియ్యం గింజలపై నామాలను రాసింది. లిఖించిన తలంబ్రాల బియ్యాన్ని అర్చకులకు సమర్పించింది. ఈ సందర్భంగా గేయ వర్షిణితో పాటు అమె తల్లిదండ్రులుశ్రీనివాస్‌లక్ష్మిలను ఎంపి రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిలు గేయవర్షిణిని అభినందించారు.

## నేడు విద్యుత్ వినియోగదారుల సమస్యల వేదిక

మిర్యాలగూడ, నవంబర్ 2 ప్రభాతవార్త

మిర్యాలగూడ విద్యుత్ డివిజన్ ఇంజనీర్ కార్యాలయం అవరణలో ఈనెల 3న అదివారం ఉదయం 9:30గంటల నుండి 12:30 గంటల వరకు విద్యుత్ వినియోగదారుల దినోత్స వ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మిర్యాలగూడ డిఈ సుధీర్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మిర్యాలగూడ మున్సి పాలిటీ, మిర్యాలగూడ, దామరచర్ల, వేములపల్లి, త్రిపురారం, మాడ్గులపల్లి, అడవిదేవులపల్లిమండలాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు పాల్గొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. వినియోగదారులు తమ విద్యుత్ సంబంధిత సమస్యలను అధికారుల దృష్టికి లిఖిల పూర్వకంగా తీసుకొచ్చి సద్వినియోగం చేసుకోవాలన్నారు. అయన వెంటవట్టణటౌన్-2ఎఈఎన్.రవీందర్ రెడ్డిలున్నారు.

## కాస్మోటిక్, డైట్ చార్జీలు పెంచినందుకు సీఎంకు కృతజ్ఞతలు

పెద్దవూర, నవంబర్ 2 ప్రభాతవార్త:

కాస్మోటిక్, డైట్ చార్జీలు పెంచినందుకు సీఎం రేవంత్ రెడ్డికి గిరిజన బాలుర పాఠశాల, కళాశాల ప్రిని ్సపాల్ మంగ్త భుక్యా, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యమ్రంలో డీప్యూటీ వార్డెన్ పరశురాం, బోటని జెఎల్ శ్రీనివాస్, జేఎల్ ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ రమేష్, రాంకోటి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయండి

### -ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.ఇమ్రాన్

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:



అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ఈనెల 5న ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నాను జయ్ర పదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి. ఇమ్రాన్ పిలుపు ఇవ్వడం జరిగింది. శనివారం మున్సి పల్ కేంద్రంలో ధర్నాకు సంబంధించిన గోడప్ర తికలను ముఖ్య నాయకులతో కలిసి ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు గానబోయిన వెంకటేష్, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు చేరాల లింగయ్య, కొండమడుగు బలయ్య, ఆటో యూనియన్ అధ్యక్షులు కొండమడుగు సత్తయ్య, మల్లేష్, సహదేవ్, నాగయ్య, రమేష్, కిరణ్ కుమార్, బిక్షపతి, ప్రేమ్ కుమార్, శీను తదితరులు పాల్గొన్నారు.

## "తప్పయింది క్షమించండి" అంటూ కాలయాపన చేస్తున్న రాజాపేట ప్రాథమిక ఆసుపత్రి సిబ్బంది

### -సమస్య పరిష్కారం కోసం కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన బాధిత కుటుంబం

### -రాజాపేట ఆసుపత్రి పనితీరుపై విచారణకు డిమాండ్

రాజాపేట, నవంబర్ 2 ప్రభాతవార్త :

రాజాపేట ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బంది ఇష్టారాజ్యం వ్యవహారం, నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వ ఆసుపత్రిని నమ్ముకున్న ఓ కుటుంబం మూడు వారాలుగా ఇబ్బందులు పడుతూ కష్టాల పాలవుతూనే ఉన్నారు. శనివారం రాజాపేట మండల ప్రత్యేక అధికారిణి సునంద, ఎంపిడివో నాగవేణి, అన్ని పార్టీల నాయకుల ద్వారా జిల్లా కలెక్టర్‌కు రాజాపేట మండలం రేణిగుంట గ్రామానికి చెందిన ధర్మ శైలజ కుటుంబం ఫిర్యాదు చేశారు. జిల్లా వైద్యాధికారి కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆందోళన చెందుతున్నారు. "తప్పయింది క్షమించండి" అంటూ రాజాపేట ఆసుపత్రి సిబ్బంది తమ తప్పుని తెలుపుతూ సమస్యను మాత్రం పరిష్కారం చేయడం లేదని బాధిత కుటుంబ సభ్యులు చెప్పారు.. రాజాపేట ప్రభుత్వాసుపత్రిలో గత కొన్ని సంవత్సరాలుగా జరిగిన డెలివరీలు క్షుణ్ణంగా విచారణ జరపాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. గజ్వేల్ ఆసుపత్రిలో గత నెల 14వ తేదీ రాత్రి 11:27 నిమిషములకు రేణిగుంట గ్రామానికి చెందిన ధర్మ శైలజ డెలివరీ అయి మగ శిశువుకు జన్మనివ్వగా, అంతకు ముందే సెప్టెంబర్ మాసంలో 23వ తేదీన 4:51 గంటలకు రాజాపేట ప్రభుత్వాసుపత్రిలో ధర్మ శైలజ ఆడ శిశువుకు జన్మనిచ్చినట్లు రాజాపేట ఆసుపత్రి ఉద్యోగులు కంప్యూటర్‌లో తప్పుడు ధ్రువీకరణ చేయడంతో ఆసుపత్రి సేవలపై అనుమానాలు వ్యక్తమవుతున్నట్లు చెప్పారు. మూడు వారాల నుండి శైలజ కుటుంబ సభ్యులు జనన ధ్రువీకరణ పత్రం కోసం రాజాపేట ఆసుపత్రి చుట్టూ తిరుగుతున్నప్పటికీ చీమ కుట్టినట్లైనా లేదని అంటున్నారు. తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకుంటూ, రాజాపేట ఆసుపత్రిలో డెలివరీలపై ప్రత్యేక అధికారిచే పూర్తిస్థాయి విచారణ జరిపి, వైద్య సేవల్లో పారదర్శకంగా కొనసాగేలా ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, వైద్యశాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించాలని శైలజ కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

## విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలను తెలపండి

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

ఆదివారం విద్యుత్ వినియోగదారుల దినోత్సవంను పురస్కరించుకొని ఆ శాఖ వినియోగదారుల సమస్యలను తెలుసుకునేందుకు సిద్ధమైంది. ఈ మేరకు ఆలేరు ఏడీ నేతృత్వంలోని అధికారుల బృందం ఆలేరు డివిజన్ ఏడి కార్యాలయంలో ఆదివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. యాదగిరిగుట్ట, ఆలేరు, మోటకొండూరు, రాజాపేట, మండలాలకు చెందిన వినియోగదారులు వారు ఎదుర్కొంటున్న అనేక అంశాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుంది. వినియోగదారులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోని వారి సమస్యకు ఓ మార్గం పొందాలని యాదగిరిగుట్ట ఏఈ రామ్మోహన్ నాయుడు ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

# రుణమాఫీలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం - సిపిఐ



గరిడేపల్లి,నవంబర్ 2 ప్రభాతవార్త

పూర్తి స్థాయిలో రుణమాఫీని అమలు చేయటంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండల సిపిఐ కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు ఆరోపించారు. మండల కేంద్రమైన గరిడేపల్లిలో శనివారం జరిగిన సిపిఐ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రుణమాఫీపై ప్రభుత్వ పెద్దలు రోజుకో ప్రకటన, రోజుకో సర్వే చేస్తున్నారే తప్ప రుణమాఫీని పూర్తిస్థాయిలో అమలు చేయటంలేదన్నారు. ఆగస్టు 15 నాటికి పూర్తిస్థాయిలో రుణమాఫీ చేస్తామని చెప్పి దసరా,దీపావళి పండుగలు దాటినా నేటికి అతీగతి లేదని తెలిపారు. సంవత్సరం దాటిన రుణాలకు బ్యాంకులు అధిక వడ్డీలు,పెనాల్టీలు వేస్తారనే విషయం తెలిసినప్పటికి ప్రభుత్వం ఇప్పటివరకు రుణమాఫీ విషయాన్ని ఎటు తేల్చలేదని విమర్శించారు. రెండు లక్షలకు పైగా రుణాలు పొందిన రైతులు పైన తీసుకున్న డబ్బులు చెల్లిస్తే మిగిలిన రెండు లక్షలు ప్రభుత్వం వెంటనే వారి ఖాతాలో జమ చేస్తామని చెప్పటం తప్ప ఇప్పటివరకు ఏ ఒక్క రైతు ఖాతాలో డబ్బులు జమ చేయలేదన్నారు. ప్రభుత్వం తన వాటా ఎప్పుడు చెల్లిస్తుంనే విషయంపై ఎలాంటి వివరణ లేదని తెలిపారు. రైతులు బ్యాంకు నుంచి తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లిస్తే 4శాతం వడ్డీ మాత్రమే తీసుకుంటారని, చెల్లించకపోతే రాయతీ రాకపోగా అధిక వడ్డీ చెల్లించాల్సి వస్తుందన్నారు. గత ప్రభుతనం కూడా రుణమాఫీ చేస్తామని 5సంవత్సరాలు రైతులకు ఆశలు చూపి చివరికి కొంతమంది రైతులకు రుణామాఫీ చేశారని వారికి ప్రభుత్వం ఇచ్చిన డబ్బులు వడ్డీకి కూడా సరిపోక మరింత అప్పులు చేయాల్సి వచ్చిందన్నారు. ఈప్రభుత్వం కూడా సకాలంలో చేయకపోతే రైతులు మరింత నష్టపోతారని రైతుల విషయంలో ప్రభుత్వం రోజుకో మాట చెప్పకుండ తాము ఇచ్చిన హామీకి కట్టుబడి వెంటనే పూర్తిస్థాయిలో రుణమాఫీ చేసి రైతులను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఎడ్ల అంజన్‌రెడ్డి,కడియాల అప్పయ్య, రైతు సంఘం నాయకులు అంబటి గోవిందరెడ్డి,ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు పంగ సైదులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించాలి



మోతె,2నవంబర్,ప్రభాతవార్త:

వరంగల్ ,ఖమ్మం,నల్లగొండ జిల్లాల శాసన మండలి ఉపాధ్యాయ నియోజకవర్గం నుండి ఉపాధ్యాయ అధ్యాప సంఘాల ఉమ్మడి అభ్యర్థిగా ప్రస్తుత ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని టిఎస్ యుటిఎఫ్ మోతె మండల శాఖ నాయకులు శనివారం మండల పరిధిలోని సిరికొండ జిల్లా పరిషత్ పాఠశాలలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి డి.లాలు మాట్లాడుతూ విద్యారంగ, ఉపాధ్యాయ పక్షపాతి విద్యారంగం మీద పూర్తి అవగాహన ఉన్న వ్యక్తి ,నిజాయతీ నిబద్ధత గల వ్యక్తి అయిన ప్రస్తుత ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించాలని కోరారు. అలాంటి వ్యక్తి ప్రస్తుత విద్యారంగ పరిస్థితుల్లో అవసరమని, ప్రభుత్వాన్ని ప్రశ్నించే వ్యక్తి విద్యారంగ బాగుకోసం పరితపించే వ్యక్తిని మరోసారి ఎమ్మెల్సీగా గలిపించాలని కోరారు. ఉద్యోగులకు రావల్సిన 4డిఏలను తక్షణమే ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చేపడుతున్న కులగణన సర్వేలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల మీదే భారం వేయకుండా ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులకు కూడా ఎన్యూమరేటర్‌లుగా సూపర్వైజర్‌లుగా నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి డి.నరేందర్,ఉపాధ్యాయులు శ్రీనివాసచారి, మారయ్య, రాంబాబు, కోటేశ్వర్‌రావు,తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సర్వేను పారదర్శకంగా చేపట్టాలి

### ...సీఈవో ప్రేమ్‌కరణ్‌రెడ్డి



త్రిపురారం,2నవంబర్,ప్రభాతవార్త:

ప్రభుత్వం త్వరలో చేపట్టనున్న ఇంటింటి కుల గణన సర్వేలు ప్రభుత్వ నిబంధన మేరకు ఎలాంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా చేపట్టాలని సామాజిక ఆర్థిక గణాంక నోడల్ అధికారి , మండల ప్రత్యేక అధికారి,జెడ్పీ సిఈవో ప్రేమ్‌కరణ్ రెడ్డి అన్నారు.శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్వేలో పాల్గొనే సూపర్వైజర్‌లు,ఎన్యూమరేటర్‌లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని 32 గ్రామ పంచాయతీల్లో గల అన్ని ఆవాసాలలో త్వరలో చేపట్టనున్న సామాజిక ,ఆర్థిక,విద్య,ఉపాధి రాజకీయ కుల గణన సర్వేలో నిర్ధేశించిన 14860 కుటుంబాలను సర్వే చేసేందుకు ఇంటి ఆస్తి పన్నుల డిమాండ్ రిజిష్టర్‌లకు అనుగుణంగా రూపొందించిన మ్యాపులను పరిశీలించారు. దాని ప్రకారంగా ప్రతి ఎన్యుమరేటర్ తమకు కేంటాయించిన ఇండ్లను విధిగా సందర్శించి నిర్ణీత నమూనాలో పేర్కొన్న అన్ని అంశాలపై సమగ్ర సమాచారాన్ని సేకరించాలన్నారు. ప్రభుత్వ ప్రాధామ్యాలను గుర్తించేందుకు చేపట్టనున్న ఈ సర్వే ద్వాఆరా ప్రజల సామాజిక స్థితిగతులతోపాటు అనేక అంశాలను గుర్తించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు.ఈ సమావేశంలో ఎంపిడివో కున్‌రెడ్డి విజయకకుమారి, తహసీల్దార్ గాజుల ప్రమీల, ఎంపివో నారాబత్తోజు సుధీర్‌కుమార్, మండల విద్యాధికారి రమావత్ రవినాయక్, ఏఎస్‌వో దీప, ఏపిఎం అశోక్ కుమార్, ఏపివో శ్యామల ,సూపర్వైజర్‌లు , ఎన్యూమరేటర్‌లు,తదితరులు పాల్గొన్నారు.

## డీలర్ పదవులకు ధరఖాస్తుల ఆహ్వానం



త్రిపురారం,2నవంబర్,ప్రభాతవార్త:

ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిత్యావసర సరుకుల పంపిణి నిమిత్తం ఏర్పాటు చేసిన రేషన్ షాపులలో ఖాళీగా ఉన్న స్థానాలను భర్తీ చేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుండి ఈ నెల 4 నుండి 18వ తేదీలోగా ధరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ గాజుల ప్రమీల తెలిపారు.శనివారం స్థానికంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ వివిద కారణాలతో ఖాళీ అయిన మండలంలోని కంపసాగర్ ,ఘంటతారావు క్యాంపు(జనరల్),త్రిపురారం2, సత్యనారాయణపురం (బిసి) బడాయిగడ్డ వస్రాం తండా (ఎస్‌టి) కేటగిరిలకు కేటాయించగా, ఆయా షాపులకు ధరఖాస్తు చేసుకునే అభ్యర్థులు అదే గ్రామ పంచాయతీకి చెందినవారై 18 నుండి 40 సంవత్సరాలలోపు వయస్సు కలిగిన అభ్యర్థులు నిర్ణీత గడువులోగా (మిర్యాలగూడ ఆర్డీవో కార్యాలయ చిరున ామాతో నిర్ణీత రుసుము బ్యాంకులో రెమిట్ చేసిన కాపీతో) తమ కార్యా లయంలో ధరఖాస్తు సమర్పి ంచాలని,అభ్యర్థులు ఎలాంటి క్రిమినల్, నిత్యవసర సరుకుల రవాణా,విని మయంలతోపాటు స్థానిక సంస్థల ప్రతినిధిగా ఉండకూడదని తెలిపారు .వంద మార్కుల రాత పరీక్ష,ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.

## మహిళల ఆర్థిక స్వావలంబనకు కృషి

త్రిపురారం,2నవంబర్,ప్రభాతవార్త:

స్వయం సహాయక సంఘాల మహిళల స్వాలంబన దిశగా ప్రభుత్వం పని చేస్తుందని ఎంపిడివో కున్‌రెడ్డి విజయకుమారి అన్నారు.జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాల మహిళలకు పెరటి కోళ్ల పంపిణి కార్యక్రమాన్ని శనివారం తహసీల్దార్ గాజుల ప్రమీల,ఏపిఎంఎస్ అశోక్‌కుమాంపంపిణి చేశారు.స్వయం సహాయక సంఘాల మహిళల జీవనోపాధుల పెంపే లక్ష్యంగా మండలంలోని అన్ని గ్రామా సంఘాలకు 200 యూనిట్ల పెరటి కోళ్లను అందించేందుకు నిర్ధేశించిన లక్ష్యానికి అనుగునంగా ఒక్కో యూనిట్‌కు రూ.5,500చొప్పున 16 యూనిట్‌లను లబ్దిదారులకు పంపిణి చేసినట్లు తెలిపారుో రమావత్ రవి నాయక్, డిపిఎం బెనర్జి,మండల మహిళ సమాఖ్య అధ్యక్షురాలు మంగమ్మ, పంచాయతీ కార్యదర్శి రాజేందర్,సిసిలు దేవ్‌సింగ్,హేమా నాయక్,తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట వార్త

## ఆర్థిక సహాయం అందజేత

నూతనకల్,2నవంబర్,ప్రభాతవార్త:



మండల పరిధిలోని యడవెల్లి గ్రామానికి చెందిన నెల్లుట్ల నర్సయ్య ఇటీవల మృతి చెందగా,తుంగతుర్తి నియోజకవర్గ మాజి శాసన సభ్యులు గాదరి కిషోర్‌కుమార్ ఆదేశాలమేరకు తుంగతుర్తి మార్కెట్ కమిటి మాజి డైరెక్టర్ గాజుల తిరుమలరావు ఆధ్వర్యంలో మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ,ఒక క్వింటా బియ్యం ఆర్థిక సహాయంగా శనివారం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజి వార్డు సభ్యులు గాజుల ఉపేందర్, గ్రామశాఖ అధ్యక్షులు బొడ్డు వెంకన్న, సీనియర్ నాయకులు బొడ్డు సూరయ్య,నక్క వెంకన్న, తలారి దుర్గయ్య, జటంగి శ్రీను, నెల్లుట్ల మల్లయ్య,వెంకటయ్య, బయ్య ముత్తయ్య, జాను,సంకీపాంచి ,తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక ,ఆర్థిక సర్వేను పరిశీలించిన ఆర్డీవో

నూతనకల్,2నవంబర్,ప్రభాతవార్త:



మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామాలలో జరుగుతున్న సామాజిక ,ఆర్థిక సర్వేను ఆర్డీవో వేణుమాధవ్ శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే ప్రక్రియను వేగవంతంగా నిర్వహించడంతోపాటు పారదర్శకతతో హౌస్ లిస్టింగ్ పూర్తి చేయాలని ఎన్యూమరేటర్‌లు, సూపర్వైజర్‌లను అదేశింఆచరు. అనంతరం ఎర్రపహాడ్‌లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా నిర్వాహకులు ధాన్యం కొనుగోలు చేయాలని ,కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ వెంట వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు.టార్పాలిన్,గన్ని బ్యాగులను సరిపడా కొనుగోలు కేంద్రంలో ఉంచాలని సూచించారు.వారి వెంట తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, పంచాయతీ కార్యదర్శి సత్యవతి, సర్వే సిబ్బంది,కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అన్నప్రసాద వితరణ

త్రిపురారం,2నవంబర్,ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని శ్రీ సాయిబాబా ఆశ్రమంలో కార్తీక మాసం సందర్భంగా దాతల సహకారంతో స్వాములకు అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అయ్యప్ప ,భవాని,శివ,ఆంజనేయ మాలధారణ స్వాములకు ఈ నెల 2 నుండి వచ్చే నెల 2 వరకు దాతల సహకారంతో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు స్థానిక తాజా మాజి సరనపంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమానికి దాతలు ముందుకు వచ్చి సహకారం అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో చెంచల రాంబాబు, అనుముల సుధాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# శ్రీ వెంకటేశ్వర ఆలయం నూతన అర్చక స్వామిగా సౌమిత్రి రఘునాథచార్యులు



రాజాపేట, నవంబర్ 2 ప్రభాతవార్త:

రాజాపేట మండలం రఘునాథపురం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పాదాల చెంత నుండి అతి చేరువలోనున్న అతి మహిమాన్వితమైన కోరిన కోరికలు తీర్చే శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో కార్తీక మాసం శనివారం పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులుగా నూతనంగా నియమితులైన శ్రీ వైష్ణవ పండితులు శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి శిష్యులు శ్రీమాన్ సౌమిత్రి రఘునాథచార్యులును ఆలయ వైస్ చైర్మన్ రాచకొండ స్వామి, ఆలయ కమిటీ సభ్యులు పుష్పగుచ్చం అందజేసి, స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం నూతన అర్చక స్వామిగా నియమితులై పదవి బాధ్యతలు స్వీకరించి సౌమిత్రి రఘునాథచార్యులు స్వామి వారికి, అమ్మవార్లకు అష్టోత్తర శతమార్చనలు, సహస్రనామార్చనములు, ప్రత్యేక పూజలు వేదమంత్రాలలో శాస్త్రోకంగా ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కార్తీక మాసం సందర్భంగా సాయంత్రం 6 గంటలకు ఆకాశ దీపోత్సవ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు భక్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లను వెంటనే చేపట్టాలి: సీపీఎం



వలిగొండ ప్రభాతవార్త:

శనివారం మండలంలోని చిత్తాపురం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రమును సీపీఎం బృందం పరిశీలన చేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ.. చిత్తాపురం గ్రామంలో మార్కెట్‌లో నిలువ ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, రైతులు మార్కెట్‌లోకి ధాన్యాన్ని తీసుకువచ్చి నెలలు గడుస్తున్న ప్రభుత్వం నేటికీ కొనుగోలు చేయకపోవడంతో అకాల వర్షం వల్ల ధాన్యం మొత్త తడిసి రైతులు తీవ్రంఒగా ఇబ్బంది పడుతున్నారని, వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వం రైతులకు దొడ్డ వడ్లు, సన్నం వడ్లకు ఇస్తానన్న రూ.500 బోనస్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం చిత్తాపురం శాఖ కార్యదర్శి ఏటేల్లి నరసింహ, గోపరాజుపల్లి శాఖ కార్యదర్శి ఏనుగుల నరసింహ, నాయకులు భూపతి రాములు, కందుల మచ్చగిరి, సర్వే వంశీ, ఏటేల్లి యాదయ్య, పద్మా రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన తునికలా కొలతల ఇన్‌స్పెక్టర్



ప్రభాతవార్త బొమ్మలరామారం:

ధాన్యం కొనుగోలు కేంద్రాలను యాదాద్రి భువనగిరి జిల్లా తూనికల కొలతల ఇన్‌స్పెక్టర్ కందగట్ల వెంకటేశ్వర్లు ఆకస్మికంగా శనివారం మండలంలోని నాగినేనిపల్లి హాజీపూర్ మల్యాల గ్రామాలలో ఉన్న వడ్ల కొనుగోలు కేంద్రాలను తనిఖీ చచేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. వడ్ల కొనుగోలు సకాలంలోచేయాలని, వేయింగ్ మిషన్లు తూనికల కొలతల ఆఫీసర్ సర్టిపై చేసిన వాటిపైనే తూకం చేయాలని, తూకం విషంలో రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైస్ మిల్లర్ యజమానులు తరుగు విషయంలో ఇబ్బందులు పెడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. అనంతరం మండలంలోని రైస్ మిల్లులను తనిఖీ చేశారు. చీకటి మామిడిలో ఉన్న తిరుమల వే బ్రిడ్జిను పరిశీలించారు. పిఎస్‌సిఎస్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులు పరిశీలించి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల అధికారులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

## -సీపీఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ



భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో ఐకేపీ, పిఎసిఎస్‌లో వరి ధాన్యాన్ని కొనుగోలు వెంటనే ప్రారంభించాలని పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ అన్నారు. రైతులు నెల రోజుల నుంచి వరి ధాన్యాన్ని ఐకెపి సెంటర్‌లలో రాసులు పోసి ఎదురుచూస్తున్నారని అధికారులు రాకపోవడంతో రైతులపై ప్రభుత్వ నిర్లక్ష్యం కొట్టొచ్చినట్ల కనిపిస్తుందన్నారు. దీపావళి పండుగ సందర్భంగా మూడు రోజుల నుంచి వర్షానికి వరి ధాన్యం తడిసి మొలకలు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. హుస్నాబాద్, బొమ్మాయిపల్లి, రైల్వే స్టేషన్ పరిధిలో తడిసిన మొలికెత్తిన ధాన్యాన్ని వెంటనే పరిశీలించి తూకాలు వేయించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు పండించిన ధాన్యానికి 500 బోనస్ గిట్టుబాటు ధర ఇస్తానని హామీ ఇచ్చి ఇప్పుడు సన్నధాన్యానికి మాత్రమే 500 బోనస్ ఇస్తానని రైతులను మోసం చేసినట్లేనని అర్థమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్ల ముత్యాలు, పట్టణ కార్యవర్గ సభ్యులు బండెల ఎల్లయ్య, కల్లూరు నాగమణి, పట్టణ నాయకులు దండుగిరి, బొమ్మాయిపల్లి శాఖ కార్యదర్శి బండి రవి, బండి వెంకటేశం, వల్లపు సత్తయ్య, లక్ష్మమ్మ, బండి నరసింహ, గుజ్జు సుక్కయ్య, బుడిగే పద్మ, గుజ్జు కనకమహాలక్ష్మి, బుడిగే మల్లేష్, రైతులు పాల్గొన్నారు.




# అధికారుల పర్యవేక్షణలో వేగంగా కొనసాగుతున్న ఇంటింటి సర్వే



రాజాపేట,నవంబర్ 2 ప్రభాతవార్త :

రాజాపేట మండలంలో ఈ నెల 6వ తేదీలోగా పూర్తి కావాల్సిన సమగ్ర ఇంటి కుటుంబ సర్వే, ఇండ్ల జాబితా వివరాలసేకరణ అధికారులపర్యవేక్షణలో వేగంగా కొనసాగుతుంది. తెలంగాణ ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, ఉపాధి, రాజాకీయ మరియు కుల సర్వేలో భాగంగా 3వ తేదీలోగా ఇండ్ల జాబితా పూర్తి కావాలని ఆదేశాలు ఉండగా రాజాపేటలో మండల ప్రత్యేక అధికారిని సునంద ఆధ్వర్యంలో కొనసాగుతుంది. అందుకోసం ఎంపిడివో నాగవేణి, ఎంపివోలు సర్వే చేస్తున్న వారికి అవసరమైన సలహాలు, సూచనలు ఇస్తూ అందుబాటులో ఉంటున్నారు.

# రాజాపేట ఎస్ఐ అవమానించారంటూ మాజీ సర్పంచ్ ఫిర్యాదు

రాజాపేట,నవంబర్ 2 ప్రభాతవార్త :

ఇసుక అక్రమ రవాణా విషయంలో పోలీస్ స్టేషన్‌కు వెళ్తే రాజాపేట ఎస్ఐ తనను అవమానించారని రాజాపేట మండలం బేగంపేట గ్రామ తాజా మాజీ సర్పంచ్ పంబ కర్ణాకర్ విలేకరులకు తెలిపారు. ఇసుక రవాణా విషయంలో కేసు నమోదు చేసి సంబంధించిన వారిని వదిలిపెట్టాలని తాను కోరగా అవమానపరిచే విధంగా ఎస్ఐ మాట్లాడారని ఈ విషయమం డిసిపికి ఫోన్ ద్వారా తెలియజేసినట్లు చెప్పారు.

# డీవైఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

వలిగొండ ప్రభాతవార్త:



ఈనెల 10, 11 తేదీలలో స్థానిక శివశక్తి ఫంక్షన్ హాల్‌లో జరిగే యువజన సంఘం డివైఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా ఉపాధ్యక్షులు కవిడే సురేష్ యువకులకు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని గోకారం గ్రామంఒల సంఘం సమావేశం నిర్వహించి అనంతరం మహాసభల ప్రచార కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు దేశపాక బాబు, అనగంటి గణేష్, దేశపాక రవి, రావుల మహేష్, కవిడే సుధాకర్, సిరిపంగి ఎల్లయ్య, తుర్కపల్లి సాయి, బుడిగే వెంకటేష్, మల్లేష్, ఉపేందర్, రావుల శ్రీకాంత్, నారి చందు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు చేయని చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వం

## -మాజీ ఎంపిపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ఐకెపి సెంటర్లు పిఎసిఎస్ సెంటర్‌లో నుంచి ఇప్పటివరకు ఎలాంటి ధాన్యం కొనుగోలు చేయలేదని ఈ చేతకాని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో రైతులు ఇబ్బంది పడుతున్నారని మాజీ ఎంపిపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలోని నేతాజీ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో రోడ్డు రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాడుగుల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో రైతులు అరిగోస పడుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు తీరని కష్టలు ఎదుర్కొంటున్నారని, ధాన్యం కొనుగోలు చేయని, చేతగాని ప్రభుత్వం ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలని, ఐకేపీ సెంటర్ పిఎసిఎస్ సెంటర్‌లో నిలువ ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షురాలు బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు సామ రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు సీత వెంకటేష్, వివిధ గ్రామ మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# మండల సమగ్ర సర్వేకు 10 మంది సూపర్‌వైజర్లు, 96మంది ఎన్యుమరేటర్లు

<u>మేళ్లచెరువు నవంబర్ 2 ప్రభాతవార్త</u>

మండలంలోని 14 గ్రామపంచాయితీల పరిధిలో గల గ్రామాల్లో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి సర్వేకు 10 మంది సూపర్‌వైజర్లను, 96మంది ఎను ్యమరేటర్లు బాధ్యతలు స్వీకరించారు. సూపర్‌వైజర్లుగా ఎంఈవో కాకుమాను వెంకటరెడ్డి, ఎంఆర్ఐ మహ్మద్ మోషన్‌బాబా, ఏపివో కన్నెకం టి శైలజ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ దేవిశెట్టి రమణ, పిఆర్ ఏఈ చింతలచెరువు గోపి, జడ్‌పిహెచ్‌ఎస్ పొనగండ్ల నారపురెడ్డి, ఐసిడిఎస్ సూపర్ వైజర్ హబీబ్ ఉన్నీ సా, ఏపిఎం రాంశెట్టి శ్రీనివాస్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ చలికంటి నరేష్, ఎంఆర్‌ఐ అసావత్ సుశీల సర్వే సూపర్‌వైజర్లు్లగా శనివారం బాధ్యతలు స్వీకరించారు. అన్ని గ్రామాల్లో స్టిక్కర్లు అంటించే కార్యక్రమాన్ని మొదలు పెట్టారు. 3 రోజులపాటు ప్రతి ఇంటికి స్టిక్కర్లు అంటించే కార్యక్రమం కొనసాగుతుంది. ఎంపిడివో ఖాజా



అజ్జ ర్ అలీ, తహసిల్దార్ పోలేని జ్యోతి గ్రామాలలో స్టిక్కర్లు అంటించే కార్యక్రమాలను పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో ఎను ్యమరేటర్లు, సూపర్‌వైజర్లు, సర్వేఅధికారు లు, గ్రామ పంచాయితీల సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా గో మాతకు అర్చనలు

<u>మేళ్లచెరువు నవంబర్ 2 ప్రభాతవార్త</u>

స్థానిక శ్రీఇష్టకామేశ ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో శనివారం కార్తీక మాసోత్స వాల ప్రారంభ కార్యక్రమాల్లో భాగంగా సకల దేవీ దేవతల స్వరూపమైన గో మాతకు శాస్రోక్తంగా అర్చనలు, అభిషేకములు, ప్రదక్షణలు, వివిధ కార్యక్రమాలను నిర్వ ి ంచారు. ఈ సందర్భంగా అన్నప్రసాద వితరణ, దైవనామ స్మరణ భజనలు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, ఎస్ఐ



పరమేష్, ఒరుగంటి నర్సి ంహారావు, కమతం శ్రీనివాసరావు, కర్నాటి సత్యనారాయణరెడ్డి, చాగంరెడ్డి గోవిందరెడ్డి, సుంకరబోయిన చందర్‌రావు, పందిరి నాగిరెడి ్డ, చినపంగు చినబాబు, ఉన్నూరు వెంకటేశ్వర్లు, కాకునూను భాస్కర్‌రెడ్డి, ఇరిగెల రామకృష్ణరెడ్డి, గజ్జెల శంకరరెడ్డితోపాటు ధర్మకర్తలు, ఆలయ కమిటిల సభ ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఉచితంగా ప్రజలందరికీ గుండె పరీక్షలు చేయించాలి

**- పౌరస్పందన వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు సుంకర క్రాంతికుమార్**

<u>హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 2 ప్రభాతవార్త</u>

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న ప్రజలందరికీ ఉచితంగా గుండె వైద్య పరీక్షలు నిర్వహించాలని పౌరస్పందన వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు సుంకర క్రాంతికుమార్ అన్నారు. శనివారం హుజూర్‌నగర్ పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట ్రంలో ఉన్న ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత వైద్యం అందించడం ప్రభుత్వం యొక్క బాధ్యత అని అన్నారు. ఇటీవల తెలంగాణలో అన్ని చోట్ల వయసుతో సంబంధం లేకుండా ఎంతో మంది గుండె పోటుతో మరణిస్తున్నారని హృద్రోగ మరణాలు అరికట్టాలంటే అందరికీ గుండె పరీక్షలతోపాటు బిపి,



షుగర్ వంటి వైద్య పరీక్షలు గ్రామాలు, పట్టణాలవారీగా గత ంలో కంటి పరీక్ష ల మాదిరిగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పౌరస్పందన వేదిక డివిజన్ అధ్యక్షులు శ్రీరాముల ఆంజనేయులు, నాయకులు నందిగామ రత్నకుమార్, పిన ్నపరెడ్డి వెంకటరెడ్డి, కొప్పు రామకృష్ణ పాల్గొన్నారు.

# సిపిఎం మండల కార్యదర్శిగా మరోసారి ఎన్నికైన పోసనబోయిన హుస్సేన్

<u>హుజూర్‌నగర్‌రూరల్ నవంబర్ 2 ప్రభాతవార్త</u>

హుజూర్‌నగర్ మండలంలోని అమరవరంలో నిర్వహించిన సిపిఎం పార్టీ 8వ మండల మహాసభలో రెండవసారి ఆ పార్టీ మండల కార్యదర్శిగా పోసనబోయిన హుస్సే న్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పోసనబోయిన హుస్సే న్ సిపిఎం పార్టీ అనుబంధ సంఘాలైన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షునిగా, మత్స ్యకారుల జిల్లా సహాయ కార్యదర్శిగా, పార్టీ మండల కమిటి సభ్యుడిగా పని చేసి అంచెలంచెలుగా ఎదిగి సిపిఎం పార్టీకి మండల కార్యదర్శిగా రెండుసార్లు ఎన్నికయా ్యరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, బడుగు, కార్మిక సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని, మండలంలో సిపిఎం పార్టీని బలోపేతం చేస్తానని తెలిపారు. ఈ మండల మహాసభలో మండల కమిటి సభ్యునిగా తంగెళ్ల వెంకట చ ం ద్ర, నూకల లక్ష్మి నర్స మ్మ, కొప్పుల నాగమ్మ, చందాల భిక్షం, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, సిద్దెల వెంక టయ్య, షేక్ ఖాసిం, షేక్ సైదా, మడూరి నర్సి ంహాచారి, ఎల్లంశెట్టి వీరస్వామి, బండి గోపి, ఆవుల సైదులు, మెట్టె వెంకటేశ్వర్లు, చింతకుంట్ల సైదయ్యతోపాటు మరో 15 మందిని మండల కమిటి నాయకులుగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు.



# ఎరగాని నాగన్నకు సన్మానం

<u>హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 2 ప్రభాతవార్త</u>

ఇటీవల హైద్రాబాద్‌లోని ఇందిరా కళావేదిక ఫ్రెండ్ ్స మినిస్ట్రీ సంస్థ చేత సోషల్ సర్వీస్ విభాగం కింద సర్వీస్ ఎక్స్ లెంట్ డాక్టర్ అవార్డు పొందిన ఐఎన్‌టియుసి రా ష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్నగౌడ్‌ను మండలంలోని రేషన్ డీలర్ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఇట్టిమళ్ల సువార్త మధు, కార్యదర్శి రాగం లింగయ్యలఆధ్వర్యంలో రేషన్ డీలర్లు పూలమాలలు, శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు ధనమూర్తి,. అజ్మతుల్లా, విజయ కుమారి, పోటు నాగేశ్వరరావు, సమ్మెట సుబ్బరాజు, వీరమ్మ, కాశయ్య, అచ్చిరెడ్డి, శివలింగ, సత్యవతి, ఇందిర తదితరులు పాల్గొన్నారు.



# నేడు విద్యుత్ వినియోగదారుల దినోత్సవం

**- వినియోగదారుల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యం**

**- డీఈ ఎన్.వెంకట కృష్ణయ్య**

<u>హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 2 ప్రభాతవార్త</u>

హుజూర్‌నగర్ డివిజనల్ పరిధిలో గల విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కొరకు విద్యుత్ వినియోగదారుల దినోత్స వం ఆదివారం నిర్వహిసు ్తన్నట్లు డీఈ ఎన్.వెంకట కృష్ణయ్య శనివారం తెలిపారు. కోదాడ రోడ్డులో గల హుజూర్‌నగర్ విద్యుత్ డివిజనల్ ఇంజనీర్ కార్యాలయంలో ఉద యం 9.30 నుంచి మధ్యా హ్నం 12.30 గం.ల వరకు విద్యుత్ వినియోగ దారుల సమస్యలను తెలియజేసి పరిష్కరించ ుకోవల సిందిగా ఆయన కోరారు. డివిజన్ పరిధిలోని అన్ని విద్యుత్ సే వలు పొందుతున్న ప్రతి ఒక్కరు తమకున్న సమస్యలను తెలిపి వాటిని ఆయా మండలాల ఏఈల ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉందని, విద్యుత్ వినియోగదారులు అందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని



# హుజూర్ నగర్ వార్త

# కెటిఆర్ రాష్ట్రవ్యాప్త పాదయాత్ర పట్ల హర్షం

**- బిఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుపులేటి**

<u>నేరేడుచర్ల నవంబర్ 2 ప్రభాతవార్త</u>



పార్టీ కార్యకర్తల కోరిక మేరకు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ త్వరలో రాష్ట్రవ్యాప్త పాదయాత్ర ప్రకటన పట్ల హుజూర్‌నగర్ నియోజకవర్గ అధికార ప్రతినిధిపసుపులేటి నర్సి ంహారావు హర్షం వ్యక్తం చేశారు. ఆయన శనివారం నేరేడుచర్లలో సోషల్ మీడియా సభ్యులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆరు గ్యారంటీలు ఎన్నికల హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. 10 నెలల కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు రోడ్ల మీదకు వచ్చి నిరసనలు తెలిపే పరిస్థితి ఏర్పడింది అన్నారు. బడికి పోయే పిల్లల నుండి పింఛన్లు అందుకునే అవ్వా తాతల దాకా రోడు ్ల ఎక్కడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని ఎద్దేవా చేశారు. రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చి తెలంగాణ రా ష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత కెసిఆర్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ప్రస్తుతం బిఆర్ఎస్ పార్టీ అధికారంలో లేకున్నా నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలను తెలుసుకుంటూ పాదయాత్ర చేయాల్సి న అవసరం కూడా చారిత్రాత్మక నిర్ణయం అని అన్నారు. కెటిఆర్ సోషల్ మీడియా వారియర్లు అద్భుతంగా పని చేస్తున్నారని చెప్పడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ హుజూర్‌నగర్ నియోజకవర్గ సోషల్ మీడియా ఇంఛార్జ్ ఎల్.నాగార్జున, జిల్లా సోషల్ మీడియా ప్రతినిధులు బచ ్చలకూరి నాగశేఖర్, నాగులవ ంచ వాసు, నాగయ ్య, బిఆర్ఎస్ యువ నాయకులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

<u>నేరేడుచర్ల నవంబర్ 2 ప్రభాతవార్త</u>

ఈనెల 3న ఆదివారం నేరేడుచర్లలోని జాన్‌పహాడ్ రోడ్డులోని ఎస్ఆర్ ఫ్రైడ్ ఫంక్షన్ హాల్ పక్క బజార్‌లో ఎస్ఆర్‌కె అపార్ట్‌మెంట్ సమీపంలో విద్యుత్ లోవోల్టేజి సమస్య పరిష్కారం కోసం నూతన ట్రాన్స్ ఫార్మర్ పనులు చేపడుతున్న ందున ఉదయం 9 గం.ల నుండి మధ్యాహ్నం 2 గం.ల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్ కో ఇంఛార్జ ఏఈ పందిరి శ్రీనివాస్ శనివారం తెలిపారు. ఈ అంతరాయానికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# భక్తి శ్రద్ధలతో కార్తీక మాస ప్రారంభ పూజలు

<u>నేరేడుచర్ల నవంబర్ 2 ప్రభాతవార్త</u>

కార్తీకమాసం ప్రారంభం రోజైన శనివారం నేరేడుచర్ల అన్నపూర్ణ వి శ్వేశ్వర ఆలయంలో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్య క్రమాలు నిర్వహి ంచారు. ఆలయ పూజారి ఉగ్రదండి శి వప్రసాద్ శర్మ ఆ ధ్వర్యంలో వేదమంత్రాలతో, పంచామృతాలతో ప్రత్యేక రు ద్రా భిషేకాన్ని చేశారు. కార్తీక మాసం ప్రారంభంరోజు భక్తులు పుణ్య స్నానాలు చేసి ఆలయ ంలో జరిగినపూజా కార్యక్రమాల్లో పాల్గొ న్నారు. తెల్లవారుజాము నుండి ఆలయంభక్తులతో నిండిపో ం యింది. భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ కమిటి చైర్మన్ రాచ కొండ రామకోటేశ్వరరావు పర్యవేక్షించారు.



# దళితుల రాజ్యాధికారం కోసం మందకృష్ణ మాదిగ కలిసి రావాలి

**తిరుమలగిరి 02 ప్రభాతవార్త**

మహబూబాబాద్‌కు తిరుమలగిరి మండలం మాలలు మహా పాదయాత్రకు బయలుదేరి వెళ్లారు. దళితుల రాజ్యాధికారం కోసం మందకృష్ణ మాదిగ కలిసి రావాలని జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ హితవు పలికారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా దళితుల ఐక్యత కోసం జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ చేపట్టిన మాలల మహా పాదయాత్ర మహబూబాబాద్ జిల్లాలోకి శనివారం చేరుకుంది. ఈ సందర్భంగా తిరుమలగిరి మున్సిపాలిటీ అధ్యక్షులు గంట లక్ష్మణ్, ఉపాధ్యక్షులు గంట సందీప్ తిరుమలగిరిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి మహబూబాబాద్‌కు వెళ్లారు. పాదయాత్ర బృందానికి ఘన స్వాగతం పలికారు. వారితో కలిసి గంట లక్ష్మణ్ మాట్లాడుతూ దళితులను రాజ్యాధికారం దిశగా పయనించకుండా విచ్ఛిన్నం చేసే ఊబిలోనే మందకృష్ణ మాదిగ ఉన్నారని మండిపడ్డారు.



న్యాయ వ్యవస్థను కూడా ప్రభావితం చేసేలాగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. దళితుల ఐక్యత కోసమే మాలల మహా పాదయాత్ర చేస్తున్నట్లు తెలిపారు. ఈ పాదయాత్రలో జలాల్‌పురం గ్రామశాఖ అధ్యక్షులు ఏరు శ్రీనివాస్, కార్యదర్శి కేషమల్ల కిష్టయ్య, తిరుమలగిరి మండల మాల మహానాడు నాయకులు గంట రవి, అరుణ్, దీపు, వీరేందర్, ప్రశాంత్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి కేంద్రాలలో తక్షణమే ధాన్యం కొనుగోలు ప్రారంభించాలి

**తుంగతుర్తి 02 ప్రభాతవార్త**

రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట అమ్ముకోవడానికి ఐకెపి కొనుగోలు సెంటర్లలో ధాన్యం పోసి నెల రోజులు కావస్తున్నా ప్రభుత్వం కొనుగోలు ప్రారంభించలేదని శనివారం బిఆర్ఎస్ పార్టీ అన్నారం గ్రామశాఖ ఐకెపి సెంటర్‌లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అనంతరం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య మాట్లాడుతూ ప్రజలు నమ్మి నాన్న పూసుకుంటే పుచ్చుబుర్రలైనా చందంగా కాంగ్రెస్ ప్రభుత్వం తీరు ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు అన్ని పంటలకు అన్ని రకాల ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇస్తానని చెప్పి మాట మార్చి సన్న ధాన్యానికే ఇస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. సన్న ధాన్యానికి వేరే చోట దొడ్డు ధాన్యానికి వేరే చోట ఐకెపిలు కేటాయించడం వల్ల రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఏ గ్రామానికి సంబంధించిన సన్నధాన్యం ఆ గ్రామ ఐకెపి సెంటర్‌లోనే అమ్ముకునే విధంగా అవకాశం కల్పించాలని అన్నారు. ప్రభుత్వం ఆరు గ్యారంటీలలోని 13 పథకాలను అమలు చేయలేక ప్రజల యొక్క బాధలను పక్కదారి పట్టించే విధంగా



అమలు చేస్తుందని అన్నారు. ప్రభుత్వ పెద్దలు వీదేశీ పర్యటనలు చేస్తూ కాలం గడుపుతున్నారని అన్నారు. ఇకనైనా ప్రజలు నిజాలు తెలుసుకొని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి సరైన గుణపాఠం చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి దొంగరి శ్రీనివాస్, అన్నారం మాజీ సర్పంచ్ చిత్తలూరు సోమశేఖర్, బెడద రాములు, మట్టపల్లి వెంకట్, కడారి దాసు, సోమయ్య, రైతులు పాల్గొన్నారు.

# పోరుబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**...చూడి లింగారెడ్డి**

**నూతనకల్,2నవంబర్,ప్రభాతవార్త:**

మహాత్మాగాంధీ కలలుకన్న గ్రామ స్వరాజ్యం నిర్మాణం కోసం కృషి చేసి గ్రామాభివృద్ధి కొరకు సర్పంచ్‌లు ఖర్చు చేసిన నిధులను వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఈ నెల 4వ తేదీన తలపెట్టిన చలో హైద్రాబాద్ పోరుబాట కార్యక్రమానికి మండలంలోని సర్పంచులందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజి సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు చూడి లింగారెడ్డి కోరారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ సర్పంచులుగా గ్రామానికి సేవలు అందించి గ్రామాభివృద్ధికి పాటుపడిన తమకు న్యాయం జరిగేలా ప్రభుత్వం స్పందించి నిధులను వెంటనే విడుదల చేయాలని, ఉన్న డబ్బులను గ్రామాభివృద్ధికి పెట్టుబడి పెట్టి చేతిలో పైసా లేకుండా ఉన్నామని , పెట్టిన పెట్టుబడి అందక ఎంతోమంది సర్ప ంచులు ఆత్మహత్యలు చేసుకుం టు నా ్నరని ,ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే ప్రభుత్వం జాగ్రత్తవహించి నిధులను వెంటనే విడుదల చేయాలని వారు కోరారు.



# ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

**అడ్డగూడూరు, ప్రభాతవార్త:**

మండలంలోని అడ్డగూడూరు, చౌల్లరామారం, ధర్మారం, కోటమర్తి, డి.రేపాక గ్రామాల్లో శనివారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులకు ఎన్నికల సందర్భంలో ఇచ్చిన హామీ మేరకు సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నామని, రైతులు దళారుల చేతుల్లో మోసపోకుండా ధాన్యాన్ని ఆరబెట్టుకొని నాణ్యతగా కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధర పొందాలన్నారు. ఐకేపీ నిర్వాహకులు తూకాల్లో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలన్నారు. కేంద్రాల్లో ఇబ్బందులు తలెత్తితే తన దృష్టికి తీసుకురావాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో



చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, వైస్ చైర్మన్ చెడే చంద్రయ్య, కాంగ్రెస్‌మండల అధ్యక్షుడు పోలేబోయిన లింగయ్య, నాయకులు ఇటికాల చిరంజీవి, గుండిగా జోసెఫ్, నిమ్మనగోటి జోజి, పాశం సత్యనారాయణ, లింగాల నర్సి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగ దినోత్సవంలో పాల్గొనాలి

**అడ్డగూడూరు, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రాంత విద్యుత్ సంస్థ ఆధ్వర్యంలో నేడు మోత్కూర్ విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయంలో జరిగే విద్యుత్ వినియోగదారుల దినోత్సవంలో ప్రజలు, వ్యవసాయ వినియోగదారులు అధిక సంఖ్యలో పాల్గొనాలని శనివారం అడ్డగూడూరు విద్యుత్ ఏఈ ఉమా నాయక్ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వినియోగదారులు వారికున్న విద్యుత్ సమస్యలను రాతపూర్వకంగా తెలియజేస్తే వెంటనే పరిష్కార మార్గం చూపనున్నట్లు ఆమె తెలిపారు.






# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన తహసీల్దార్

**తిరుమలగిరి 02 ప్రభాతవార్త**



మండలంలోని రాజన్న కోకిల నాయక్ తండా ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ హరిప్రసాద్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్ర నిర్వాహకులతో వర్ష సూచన ఉన్నందున రైతులు తమ ధాన్యాన్ని తడవకుండా టార్పాలిన్లతో కప్పుకోవాలని చెప్పారు. తేమ శాతం దొడ్డు రకం ధాన్యం 17 శాతం, సన్న రకం ధాన్యానికి 14 శాతం వచ్చే విధంగా చూసుకోని తాలు, మట్టిపెళ్లలు లేకుండా శుభ్రంగా ఉన్న ధాన్యం కొనుగోలు చేయాలని చెప్పారు. సన్నరకం ధాన్యానికి ప్రభుత్వం బోనస్‌గా క్వింటాల్‌కు రూ.500 చెల్లిస్తుందని చెప్పారు. రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని చెప్పారు.

# రావులపల్లి పిహెచ్‌సిని ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ

**తుంగతుర్తి 02 ప్రభాతవార్త**



మండల పరిధిలోని రావులపల్లి పిహెచ్‌సిని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటాచలం శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో వైద్య సిబ్బంది నిర్వహిస్తున్న జాతీయ కార్యక్రమాల రికార్డులను పరిశీలించారు. ఎన్‌సిడి స్ర్కీనింగ్ వంద శాతం పూర్తి చేయాలని ఎన్‌టిఈపి ప్రోగ్రాంలో ఎస్‌సిఎఫ్ క్యాంపులు నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లింగమూర్తి, హెచ్ఈఓ తాడూరి వెంకన్న, రవికుమార్, శోభారాణి, సాంసంగ్, గాజుల సోమన్న, లకావత్ యాదగిరి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచుల పోరుబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**మోత్కూర్ ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర తాజా మాజీ సర్పంచుల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు నవంబర్ 4న ఛలో హైదరాబాద్ సర్పంచుల పోరుబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సర్పంచుల సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర సర్పంచుల సంఘం జేఏసీ ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య మాట్లాడుతూ.. పలుమార్లు శాంతియుత గాంధీ మార్గంలో ఎంపీడీవో నుండి గవర్నర్ ఎమ్మెల్యేల నుండి మంత్రులు ముఖ్యమంత్రి వరకు ప్రభుత్వానికి అనేకమార్లు విన్నవించుకున్నామని, ప్రభుత్వం సర్పంచుల పట్ల కక్ష సాధింపు చర్య నిర్లక్ష్యం చేస్తున్నందు వల్లనే నవంబర్ 4న పెద్దమ్మ గుడి బంజరాహిల్స్ ఛలో హైదరాబాద్ పోరాబాట చేపట్టామటన్నారు. భవిష్యత్తు కార్యాచరణ నిర్వహిస్తామని, రాష్ట్రంలో అన్ని గ్రామాల సర్పచంఉలు ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## బొర్రోళ్లగూడెం రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

*చౌటుప్పల్, నవంబర్ 2 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామ పరిధిలో శనివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఎస్ఐ యాదగిరి తెలిపిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లాకు చెందిన బానోతు రమేష్, కౌసల్య దంపతులు దినసరి కూలీలుగా పనిచేస్తూ జీవనం సాగించేవారు. రోజు మాదిరిగానే లూనాపై భార్య, భర్తలు, తోటి కార్మికుడు మహేందర్ మంజేతో కలిసి లూనాపై పనికి వెళు ్తుండగా బొర్రోళ్లగూడెం స్టేజి సమీపంలోకి వెళ్లగానే మోటార్ సైకిల్‌పై నుంచి ప్రమాదవశాత్తు కౌసల్య కింద పడిపోయింది. అదే సమయంలో వెనుకనుంచి వచ్చిన గుర్తు తెలియని వాహనం కౌసల్య తలపై నుంచి వెళ్లడంతో తీవ్ర గాయాలకు గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. ఈ మేరకు మృతురాలి కుమార్తె బానోతు జానకీ ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని చౌటుప్పల్ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు.

## పంతంగిలో బెట్టు షాపులో అక్రమంగా నిల్వ చేసిన మద్యం సీజ్

*చౌటుప్పల్, నవంబర్ 2 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామానికి చెందిన బోయ దానయ్య బెల్టు షాపు నిర్వహిస్తున్నట్లు పక్కా సమాచారం మేరకు పోలీసులు శనివారం షాపులో తనిఖీలు చేయగా భారీ ఎత్తున మద్యం పట్టుబడింది. షాపులో కెఎఫ్ లైట్ బీర్లు 28, మద్యం, సిగ్నేచర్, బ్లెండర్ ప్రైడ్, రాయల్‌స్టాగ్, 8పిఎం, ఐబి, క్వార్టర్లు, ఆఫ్, ఫుల్ బాటిల్స్ ఇలా భారీ ఎత్తున మద్యం పట్టుబడింది. ఈ మేరకు మయూక్య కిరాణ షాపు యజమాని బోయ దానయ్యపై కేసు నమోదు చేసుకుని పట్టుబడిన మద్యంను సీజ్ చేసినట్లు ఎస్ఐ యాదగిరి తెలిపారు. కాగా ఎక్సైజ్ అధికారుల కను సన్నల్లోనే అక్రమం గా బెల్టు షాపులను నిర్వహిస్తున్నారని, మాముళ్ల మత్తులో అధి కారులు తూలి యాడుతూ స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆదే శాలను భేఖాతర్ చేస్తున్నారని యువజనులు, విద్యావేత్తలు ఆరోపిస్తున్నారు.

## పాశం నర్సయ్య మృతి సిపిఎం పార్టీకి తీరనిలోటు

**హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 2 ప్రభాతవార్త** హుజూర్‌నగర్ ప్రాంతంలో సీనియర్ నాయకుడిగా ఉన్న పాశం నర్సయ్య మరణం సిపిఎం పార్టీకి తీరని లోటని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు. శనివారం హుజూర్‌నగర్ పట్టణ పరిధిలోని కౌండిన్య ఫంక్షన్ హాల్‌లో ఇటీవల మరణించిన పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపిటిసి పాశం నర్సయ్య సంస్మరణ సభలో పాల్గొని మాట్లాడుతూ విద్యార్థి యువజన, వ్యవసాయ కార్మిక పార్టీ అనుబంధ సంఘంలో పనిచేసి చివరి శ్వాస వరకు ఎర్రజెండా నీడలో జీవితం గడిపిన ఆదర్శనాయకుడు పాశం నర్సయ్య అన్నారు. పేదల కోసం, రైతుల కోసం, కూలీహక్కుల కోసం చేసిన పోరాటంలో పాశం నర్సయ్య ముందుండి ఈ ప్రాంతంలో అనేక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించిన నాయకుడని అన్నారు. ఈ కార్య క్రమంలో వివిధ పార్టీల నాయకులు ఎరగాని నాగన్నగౌడ్, తన్నీరు మల్లికార్జున్, గొట్టె వెంకట రామయ్య, ఎస్‌కె.మన్సూర్ అలీ, వల్లపుదాసు కృష్ణ, షేక్ సైదామేస్త్రీ, ముశం సత్యనారాయణ, మేళ్లచెరువు ముక్కంటి, కోలపూడి యోహాన్, ఇట్టిమళ్ల బెంజిమన్, రామ్మూర్తి, మామిడి వెంకటేశ్వర్లు, పారేపల్లి శేఖర్‌రావు, నాగారపు పాండు, యాకూబ్, వట్టెపు సైదులు, ఎల్లావుల రాము లు, అనంత ప్రకాష్, పాశం వెంకటనారాయణ, సిహెచ్.వీరమల్లు, బాలునాయక్, తుమ్మకొమ్మ యోనా, రాచమళ్ల వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.




## భక్తిశ్రద్ధలతో ప్రారంభమయిన కార్తీక మాసపూజలు

*నార్కట్‌పల్లి, నవంబర్ 2 ప్రభాతవార్త*

హరిహరులకు ప్రీతికరమైన కార్తీక మాజ పూజలు శనివారం నుండి ప్రారంభమయ్యాయి.మండలంలోని అన్ని ఆలయాల్లో కార్తీక మాస ప్రత్యేక పూజార్చనలు, అభిషేకములు ప్రారంభమయ్యాయి.తెల్లవారురఝామునుండే భక్తులు ఆలయాలకు చేరుకుని కార్తీక దీపారాధనలు నిర్వహించారు.పట్టణ కేంద్రంలోని బస్టాండ్ వెనుక గల శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక దీపారాధన, రామలింగేశ్వర స్వామికి ప్రాత:కాల అభిషే కములు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ప్రధానార్చకులు నిడిగొండ బగవాన్ శర్మ వేదమంత్రోచ్ఛరణల మధ్య స్వామి వారికి ప్రత్యేక అభిషేకములు నిర్వహించారు.భక్తిపారవశ్యంతో భక్తులు తమ గానామృతంతో స్వామి వారిని అభిషేకించారు.కార్తీక మాసం ప్రతినిత్యం ప్రాత: ప్రదోష సమయాలలో స్వామి వారికి అభిషేకార్చనలు నిర్వహిస్తామని భక్తులు అధిక సంఖ్యలో



పాల్గొని స్వామి వారి పూజాది కార్యక్రమాలలో పాల్గొనాలని అన్నారు. సాయంకాలం ఆకాశదీపంను ప్రారంభించారు.కార్యక్రమంలో ఆలయ అర్చకులు నిడిగొండ భగవాన్ శర్మ కళ్యాణి దంపతులు, అభివృద్ధి కమిటి చైర్మన్ పుల్లెంల శ్రీనివాస్, కమిటి సభ్యులు చొల్లేటి శ్రీనివాస్ ప్రశాంతి, భారతమ్మ, పట్టణ కేంద్రానికి చెందిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవస్థల పునరుద్ధరణకు చర్యలు చేపట్టాలి

*నార్కట్‌పల్లి, నవంబర్ 2 ప్రభాతవార్త*





యునివర్సిటీల్లో ప్రస్తుత పరిస్థితిపై అధ్యయనం చేసి వ్యవస్థల పునరుద్ధరణకు చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించినట్లు మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య అల్తాఫ్ హుసే ్సన్ తెలిపారు.శనివారం ఇటీవలి నియమితులైన పలు విశ్వవిద్యాలయాల ఉపకులపతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ఉన్నత విద్యావ్యవస్థ అభివృద్ధికి పలు సలహాలు సూచనలు చేసినట్లు తెలిపారు.వైస్ ఛాన్సలర్ల ఎంపిక పారదర్శకంగా కేవలం మెరిట్ సామాజిక సమీకరణాల ఆధారంగా జరిగిన దృష్ట్యా నిబద్ధతతో పని చేసి నాణ్యమైన విద్యను అందించి , విశ్వవిద్యాలయాల పట్ల మెరుగైన భావన విశ్వాసం నింపి పూర్వవైభవ సాధనకు కృసి చేయాలని సూచించినట్లు ఆయన తెలిపారు.యునివర్సిటీల్లో డ్రగ్స్, గంజాయి, ఉపద్రవాలు దరిచేరకుండా కఠిన చర్యలు తీసుకుని విద్యార్థుల ప్రవర్తనను గమనించి అవసరమైన వార్కిఇ కౌన్సిలింగ్ అందుబాటులోకి తేవాలని ముఖ్యమంత్రి సూచించారు.ముఖ్యమంత్రి ససూచనలను త్వరలోనే అమలు పరిచి మంచి ఫలితాలు సాధించడానికి కార్యాచరణ రూపొందిస్తామని విసి అల్తాఫ్ హుస్సేన్ తెలిపారు.

## మూసీనదిలో నీట మునిగి మృతి చెందిన బాలుర కుటుంబాలను పరమార్శించిన ఎమ్మెల్యే కుంభం

**వలిగొండ ప్రభాతవార్త:** గాలం చాపల వేటకు వెళ్లి మూసీ నది నీటిలో మునిగి మృతి చెందిన జీవన్, కిరణ్ కుటుంబ సభ్యులను శనివారం స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పరామర్శించి ఓదార్చి తన వంతు సహాయంగా రూ.25వేల చొప్పున ఇరు కుటుంబాలకు అందించి మాట్లాడుతూ.. ముఖ్యంగా నదుల కాలువల ప్రక్కన నివాసం ఉంటున్న వారు ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉండి పిల్లలకకు ఈత నేర్పించి జాగ్రత్త వహించాలని సూచించారు. పండుగ పూట పట్టణంలో ఇలాంటి దుర్ఘటన జరగడం బాదగా ఉందని, ఇరు కుటుంబాలకు ఏ ఆపద వచ్చినా ఆదుకుంటానని, పిల్లల చదువుకు తోడ్పటు అందిస్తానని భరోసానిచ్చారు. అనంతరం బీసీ కాలనీలో మృతి చెందిన మాదగోని బాలమణి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట స్థానిక నాయకులు పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య, బత్తిని సహదేవ్, లింగయ్య, నువ్వుల శ్రీను, కాసుల వెంకన్న, కొండూరు సాయి, గరిసె రవి, రమేష్, బెలిదె నాగేశ్వర్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

భువనగిరి రూరల్, ప్రభాతవార్త: ప్రభుత్వ హాస్టల్లో గురుకులాలలో వివిధ విద్యాసంస్థలోని విద్యార్థులకు డైట్ కాస్మోటిక్ చార్జీలు పెంచినందున యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పడవేల ప్రదీప్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో కిసాన్ నగర్‌లో గల ఇంటర్, డిగ్రీ కళాశాల, రెసిడిన్షియల్ హాస్టల్ వద్ద విద్యార్థులతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ.. ఎంతోమంది విద్యార్థుల బలిదానాలతో ఏర్పడ్డ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో 10 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం హాస్టల్ విద్యార్థులకు 7 ఏళ్లుగా డైట్ చార్జీలు పెంచకుండా అనేక ఇబ్బందులకు గురి చేశారని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పది నెలల్లోనే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో గతంలో ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షునిగా విద్యార్థుల సమస్యల పట్ల పూర్తి అనుబవం కలిగిన నాయకునిగా రాష్ట్ర ప్రభుత్వ విద్యార్థుల సమస్యలు తెలుసుకొని పరిష్కరించినందుకు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్టల బాలరాజ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఎనగండ్ల సుధాకర్, కాంగ్రెస్ నాయకులు హేరేకర్ శ్రీనివాస్, దర్శన్, షానూర్, యువజన కాంగ్రెస్ నాయకులు భాస్కర్, ఉపేందర్, మహేందర్, ప్రభాకర్, విజయ్, విద్యార్థులు స్వప్న, గీత లావణ్య, ఇందిరా, మౌనిక, మానస, పుష్పలత, శ్రీవల్లి, శ్రీలత పాల్గొన్నారు.

## కాస్మోటిక్, డైట్ చార్జీలు పెంచినందుకు సీఎంకు కృతజ్ఞతలు

*పెద్దవూర, నవంబర్ 2 ప్రభాతవార్త:*



కాస్మోటిక్, డైట్ చార్జీలు పెంచినందుకు సీఎం రేవంత్ రెడ్డికి గిరిజన బాలుర పాఠశాల, కళాశాల ప్రిని ్సపాల్ మంగ్త భుక్యా, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీప్యూటీ వార్డెన్ పరశురాం, బోటని జెఎల్ శ్రీనివాస్, జేఎల్ ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ రమేష్, రాంకోటి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల ఫోరం ర్రాష్ట ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పద్మారావు

**ఆలేరు ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో తమ్మడి పద్మారావు క్రియాశీల పాత్ర పోషించారు. మొత్తము ఉద్యమ ప్రస్థానమంతటిలోనూ తెలంగాణ సాధన ధేయంగా సాగారు. 1997 మార్చి 8,9వ తేదీలలో భువనగిరి మలిదశ తెలంగాణ ఉద్యమం, ప్రారంభంలో క్రియాశీలక పాత్ర వహించారు. ఆ తర్వాత తెలంగాణ మహాసభ వరంగల్‌లో తెలంగాణ జనసభ ఏర్పాటు కాగా తెలంగాణ మహాసభలో జిల్లా నాయకులుగా పనిచేశారు. తమ్మడి పద్మారావు గత పది ఏళ్ల కాలంలో గత పాలకులు ఉద్యమకారులను కళాకారులను అందరిని గాలికి వదిలేసిన పరిస్థితి తెలంగాణలో నెలకొన్నది. ఆరు సంవత్సరాల క్రితం ఉద్యమకారుల, ఉద్యమ కళాకారుల జీవితాల గురించి ఆలోచించి, గౌరవ డాక్టర్ చీమ శ్రీనివాస్ కొద్ది మందితో తెలంగాణ ఉద్యమకారుల ఫక్షరం, ఉద్యమకారుల సంక్షేమమే ధ్యేయంగా ప్రారంభించారు. అనేక అవాంతరాల మధ్యన ఉద్యమకారులను ఏకతాటిపైకి తెచ్చే కృషి చేస్తూ రాష్ట్రవ్యాప్త సంస్థగా, ప్రశ్నించే గొంతుకగా ఈరోజు తెలంగాణలో నిలిచింది. ఈ సందర్భంగా నా మీద నమ్మకం ఉంచి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎంపిక చేసినందుకు మరొకసారి డాక్టర్ చీమ శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపారు.

# నేటి నుంచి ప్రారంభమైన నాగార్జునసాగర్ నుంచి శ్రీశైలంకు లాంచీ విహారయాత్ర

## పర్యాటకులను కనువిందు చేయనున్న విహారయాత్ర

*నాగార్జునసాగర్ 02 ప్రభాతవార్త*

అంతర్జాతీయ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్‌లో శనివారం నుండి నాగార్జునసాగర్ టు శ్రీశైలం వరకు కృష్ణా నదిలో లాంచి విహారయాత్రను నందికొండ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ తిరుమలకొండ అన్నపూర్ణ లాంఛనంగా జెండా ఊపి ప్రయానాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అన్నపూర్ణ మాట్లాడుతూ పర్యాటకులంతా లాంచి ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకోని నల్లమల కొండల గుండా సాగే ప్రయాణం వర్ణించలేని ఆనందాన్నిస్తుందని అన్నారు. తెలంగాణ పర్యాటక శాఖ కృష్ణా నదిలోమ జల విహారానికి సిద్ధమైంది. ఈ మేరకు ప్రయాణికుల కోసం టూర్ ప్యాకేజీలను అందుబాటులోకి తెచ్చారు. ఈ నేపథ్యంలోనే ఈరోజు నుంచి ఈ యాత్ర ప్రారంభించారు. నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నుంచి శ్రీశైలం లాంచీ ప్రయాణం ప్రారంభమైంది. సాయంత్రానికి లాంచీ శ్రీశైలం చేరుకోనుంది. దర్శనం అనంతరం రేపు మళ్లీ లాంచీ తిరిగి సాగర్‌కు చేరుకోనుంది. సుమారు 100 మంది టూరిస్టులతో పాల్గుణ లాంచీ బయలుదేరింది. ఇందు కోసం తెలంగాణ టూరిజం ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించింది. నాగార్జునసాగర్ నుండి శ్రీశైలం వరకు టూర్ ప్యాకేజీ నవంబర్ 2,2024 నుండి అందుబాటులో ఉంటుంది. ఎక్కువ మంది ప్రయాణికులు ప్రయాణించేందుకు వీలుగా డబుల్ డెక్కర్ స్టైల్ ఏసి లాంచీ ఏర్పాటు చేయబడింది. ఈ ప్రయోగాన్ని పెద్దలకు రూ.2 వేలుగా నిర్ణయించారు. పిల్లలకు రూ.1600 ఇది సింగిల్ వేకి మాత్రమే వర్తిస్తుందని టూరిజం





అధికారులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పెద్దలకు రౌండప్ టూర్ ప్యాకేజీ రూ.3000, పిల్లలకు రూ.2400గా నిర్ణయించారు. ఈ ప్యాకేజీని ఎంపిక చేసుకుంటే సాగర్ నుండి శ్రీశైలం, శ్రీశైలం నుండి సాగర్ వరకు లాంచీ ద్వారా చేరుకోవచ్చు. ఈ ప్యాకేజీని బుక్ చేసుకోవడానికి 9848540371 లేదా 9848306435ను సంప్రదించండి. మరోవైపు అక్టోబర్ 26 నుంచి నాగర్ కర్నూల్ జిల్లా సోమశిల నుంచి శ్రీశైలానికి లాంచీ ప్రయాణం కూడా అందుబాటులోకి రానుంది. దీనికి కూడా పైన పేర్కొన్న టికెట్ ధరలు వర్తిస్తాయి. ఈ ప్రయాణానికి దాదాపు 6 గంటల నుండి 7 గంటల సమయం పడుతుందని టూరిజం అధికారులు పేర్కొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాలను సందర్శించిన ఎంఏవో

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*



మండలంలోని రాళ్ళజనగాం, జంగంపల్లి గ్రామాల్లోని వడ్ల కొనుగోలు కేంద్రాలను శనివారం మండల వ్యవసాయ అధికారిని ఐ.సుధారాణి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతులకు వడ్ల కొనుగోలు నాణ్యతా పరిమాణాలను వివరించారు. ప్రతికూల వాతావరణ రీత్యా గాలిలో తేమ శాతం ఎక్కువగా ఉన్నందున 17శాతం కంటే తక్కువగా తేమ ఉండేలా చూసుకోవాలని రైతులకు సూచించారు. తగిన తేమ శాతం వచ్చాక చెక్ చేసి ధాన్యం కొనుగోలు చేస్తామని, రైతులు ఆందోళన చెందవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో విరన్ కుమార్, పీఏసీఎస్ డైరెక్టర్ రమేష్, రైతులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్య ఆహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మేల్యే మందుల సామెల్**

**హాస్టల్ విద్యార్థుల కష్టాలు తెలిసిన వ్యక్తిని**

**నాణ్యమైన విద్య, ఆహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యం**

**40 శాతం డైట్ చార్జీలు పెంచిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు**

*తుంగతుర్తి 02 ప్రభాతవార్త*

తెలంగాణ ప్రభుత్వం వసతి గృహ విద్యార్థులకు డైట్ కాస్మోటిక్ చార్జీలు పెంచడాన్ని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్ హర్షం వ్యక్తం చేశారు. శనివారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో డైట్ చార్జీలు పెంచిన సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభలో పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వాలు పేద విద్యార్థులను పట్టించుకున్న పాపాన పోలేదని కానీ నేడు వచ్చిన ప్రజా పాలనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేద విద్యార్థుల కోసం డైట్ చార్జీలు పెంచి వారికి అండగా నిలిచారని అన్నారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నేను కూడా వసతి గృహాల్లోనే చదివి నేడు ఎమ్మెల్యే అయ్యాయని వసతిగృహాల్లో చదువుకునే విద్యార్థుల బాధలు తనకు తెలుసని ఎంతోమంది పేద విద్యార్థులను గురుకుల పాఠశాలలో చేర్పించానని తెలిపారు. పేపర్ బాయ్ స్థాయి నుండి అత్యున్నత రాష్ట్రపతి పదవిని ముద్దాడిన భారత రత్న అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకోని చదవాలని సూచించారు. రానున్న రోజుల్లో విద్యా వ్యవస్థలో సిఎం రేవంత్‌రెడ్డి పెను మార్పులు తీసుకరానున్నారని విద్యార్థులకు పౌష్టికాహారం అందేలా డైట్‌లో మార్పులు తీసుకవచ్చారని చార్జీలు పెంచడంతో ఇకపై హాస్టల్లో ఉండే విద్యార్థులు అర్ధాకలితో అవస్థలు పడే అవసరం లేదన్నారు. పదేళ్ల అధికారంలో ఉన్న బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో వసతి గృహలలో మౌలిక వసతులు కల్పించడంలో విఫలమయ్యారని దుయ్యబట్టారు. రానున్న రోజుల్లో తుంగతుర్తి మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఐటిఐ కళాశాల ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ ప్రాంత విద్యార్థుల ఉపాధి అవకాశాల కోసం వెలుగుపల్లి సమీపంలో ఇండస్ట్రీయల్ పార్కు ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. అంతకుముందు విద్యార్థులు పూలు చల్లుతూ డ్రమ్స్ వాయిస్తూ ఘన స్వాగతం పలికారు. పాఠశాల ఆవరణలో ఉన్న భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మొదటిసారి పాఠశాలకు వచ్చిన ఎమ్మెల్యేను పాఠశాల సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి డిసిఎంఎస్ డైరెక్టర్



తుంగతుర్తి సింగిల్‌విండో చైర్మెన్ గుడిపాటి సైదులు, తహసీల్దార్ దయానందం, ఎంపిడిఓ శేష్‌కుమార్, ఎంఈఓ బోయిని లింగయ్య, పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్యరాణి, రెవెన్యూ ఇన్స్‌ఫెక్టర్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, తల్లిదండ్రుల కమిటీ రాష్ట్ర కార్యదర్శి దాసరి శ్రీను, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తప్పెట్ల శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పచ్చిపాల వెంకన్న, కలకోట్ల మల్లేష్, బొంకూరి నాగయ్య, ముత్యాల వెంకన్న, పోలేపాక అంజయ్య, కొమ్ము అంజయ్య, బొడ్డు వెంకట్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధరణి పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

## -జిల్లా కలెక్టర్ హనుమంతరావు

*భువనగిరి ప్రభాతవార్త:*

ధరణి మాడ్యూల్స్‌లో ఉన్న పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం మినీ మీటింగ్ హాల్‌లో జిల్లా రెవెన్యూ డివిజనల్ అధికారులు, మండల తహసిల్దార్‌లకు మార్గ నిర్దేశం చేశారు. ధరణి, మీసేవ, షాదిముబాకర్, కళ్యాణలక్ష్మి, ఓటరు నమోదుపై రివ్యూ నిర్వహించారు. ధరణి మాడుల్స్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి క్లియర్ చేయాలన్నారు. అన్ని మాడ్యుల్స్‌లో దాఖలైన ధరణి దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా వెంటనే పరిష్కరించేందుకు చొరవ చూపాలని మండల తహసిల్దార్‌లను ఆదేశించారు. ఇప్పటివరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయని, వాటిలో ఎన్ని పరిష్కరించారో, ఇంకా ఎన్ని పెండింగ్ ఉన్నాయని ఆరా తీశారు. పెండింగ్ ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని అధికారులకు సూచించారు. సక్సేషన్, పెండింగ్ మ్యూటేషన్ వంటి దరఖాస్తులను అవసరమైన రికార్డులు క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, డేటా కరెక్షన్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టిన తర్వాతే పరిష్కరించాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటర్ నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) వీరారెడ్డి, భువనగిరి ఆర్డిఓ కృష్ణారెడ్డి, చౌటుప్పల్ ఆర్డిఓ శేఖర్ రెడ్డి, మండలం తహసిల్దార్‌లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

